ప్రజాశక్తి

శుక్రవారం 26 ఏప్రిల్ 2024 పేజీలు 8

విజయనగరం పార్వతీపురం మన్యం

నామినేషన్ల పర్వం.. సమాప్తం

నామినేషన్ వేసేందుకు ర్యాలీగా వెళ్తున్న టిడిపి పార్వతీపురం ఎమ్మెల్యే అభ్యర్థి విజయచంద్ర

- విజయనగరం జిల్లాలో పార్లమెంటు స్థానానికి 18, అసెంబ్లీకి 105 నామినేషన్లు
- మన్యం జిల్లాలో అరకు పార్లమెంట్‌కు 32, అసెంబ్లీకి 61 నామినేషన్లు
- 26న నామినేషన్ల పరిశీలన
- 29న తుదిజాబితా ప్రకటన

ప్రజాశక్తి-విజయనగరం కోట/ పార్వతీపురం రూరల్

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల గడువు గురువారం సాయంత్రంతో ముగిసింది. ఉమ్మడి జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలకు 50 మంది, 11 అసెంబ్లీ స్థానాలకు 166 మంది మంది నామినేషన్లు వేశారు. విజయనగరం జిల్లాలో విజయనగరం పార్లమెంటు స్థానానికి 18 మంది 30 సెట్లు, 7 అసెంబ్లీ స్థానాలకు 105 మంది అభ్యర్థులు 184 సెంట్లు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. విజయనగరం పార్లమెంట్‌కు కాంగ్రెస్, బిఎస్‌పి నుంచి ఇద్దరు, రాష్ట్ర పార్టీల నుంచి నలుగురు, గుర్తింపు పొందిన, పొందని పార్టీల నుంచి 6, ఇండిపెండెంట్ అభ్యర్థులు 6 నామినేషన్లు దాఖలు చేశారు. అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి రాజాం నియోజకవర్గం నుంచి 12 మంది అభ్యర్థులు నామినేషన్ సమర్పించారు. బొబ్బిలి నియోజకవర్గం నుంచి 13 మంది, చీపురుపల్లిలో 13 మంది, గజపతినగరం నుంచి 15 మంది, నెల్లిమర్లలో16 మంది అభ్యర్థులు, విజయనగరం నుంచి 20 మంది, శృంగవరపుకోట నియోజకవర్గంలో 16 మంది నామినేషన్లు వేశారు.

పార్వతీపురం మన్యం జిల్లాలోని అరకు పార్లమెంట్ స్థానానికి 32 మంది, 4 అసెంబ్లీ స్థానాలకు 61 మంది నామినేషన్లు వేశారు. పాలకొండ నియోజకవర్గంలో 12 మంది, కురుపాంలో 17 మంది, పార్వతీపురం 17 మంది, సాలూరులో 15 మంది నామినేషన్లు వేశారు.

నేడు నామినేషన్ల పరిశీలన : ఎన్నికల అధికారి

అభ్యర్థుల నామినేషన్ పత్రాల పరిశీలన శుక్రవారం జరుగుతుందని విజయనగరం జిల్లా ఎన్నికల అధికారి ఎస్.నాగలక్ష్మి తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన అనంతరం గురువారం సాయంత్రం కలెక్టరేట్ మీడియా సెంటర్‌లో మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గ ఆర్‌ఒల సమక్షంలో నామినేషన్ల పరిశీలన జరుగుతుందని, ఈనెల 29న మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉందని చెప్పారు. పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితాను, 29వ తేదీ సాయంత్రం గుర్తులతో సహా ప్రకటిస్తామని తెలిపారు. నామినేషన్ల పరిశీలనకు అభ్యర్థి, అతని ఎన్నికల ఏజెంటు, ప్రపోజర్‌తో పాటు మరొకరు, మొత్తం నలుగురిని మాత్రమే అనుతిస్తామని తెలిపారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన దగ్గరనుంచి ఇప్పటివరకు జిల్లాలో సుమారు రూ. 4.43 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, విలువైన లోహ పరికరాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. దీనిలో నగదు రూ.1.04 కోట్లు, 14,372 లీటర్ల మద్యం, రూ.29.75 లక్షల విలువైన డ్రగ్స్, రూ.1.85 కోట్ల విలువైన (మిగతా..3లో)

జెఇఇ మెయిన్స్‌లో
మెరిసిన విద్యార్థులు

ప్రజాశక్తి-యంత్రాంగం

జెఇఇ (జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్) మెయిన్స్ ఫలితాల్లో జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు.

సాయి శివలోచన్‌కు 93వ ర్యాంకు

సాలూరు :పట్టణానికి చెందిన మరడాన సాయి శివలోచన్ జెఇఇ మెయిన్స్‌లో ఆలిండియాలో 93వ ర్యాంకు సాధించాడు. ఒబిసి కోటాలో 16వ ర్యాంకు సాధించాడు. 99.99 శాతం మార్కులు సాధించాడు. విజయవాడ శ్రీచైతన్య కాలేజీలో చదివిన సాయి శివలోచన్ పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు మరడాన మోహన్, సునీత కుమారుడు. తమ కుమారుడు జెఇఇ మెయిన్స్‌లో కనబరిచిన ప్రతిభకు మోహన్, సునీత, బంధువులు సంతోషం వ్యక్తం చేశారు.

ఎం.సాయిశివలోచన్
99.99 పర్సంటైల్

విజయనగరంటౌన్ : విజయనగరంలోని శ్రీ చైతన్య బ్రాంచ్ నుండి 35 మంది విద్యార్థులు జెఇఇ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారు. వారిలో 90 శాతం పైన మార్కులు సాధించిన వారిలో బల్లా సందీప్ శంకర్ 99.74 శాతం, ఎస్. రోషిణి 98.75 శాతం, పివిఎస్‌ఇ రాజు 98.24 శాతం, ఎన్.ఈశ్వర్ అక్షయ్ 96.51 శాతం, పి.వెంకట్ జ్ఞాన దీక్షిత 95.73శాతం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను (మిగతా..3లో)

బి.సందీప్ శంకర్
99.74 పర్సంటైల్

ఇండియా వేదిక అభ్యర్థులను ఎన్నుకోండి

- బిజెపి ఓటమి అత్యవసరం
- కేంద్ర మాజీమంత్రి కిశోర్

బిజెపిని ఓడించడానికి ఏకైక మార్గం ఇండియా వేదిక అభ్యర్థులను ఎన్నుకోవడమేనని కేంద్ర మాజీ మంత్రి వైరిచర్ల కిశోర్ చంద్రదేవ్ స్పష్టంచేశారు. ఈ మేరకు గురువారం ఒక లేఖను ఆయన విడుదల చేశారు. బిజెపి ఓటమి అత్యవసరమని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

(వివరాలు మెయిన్‌లో)



V. KISHORE CHANDRA DEO
(Former Union Minister)

Press Statement
18 April,2024

Appeal by Vyricherla Kishore Chandra Deo, Former Union Minister for Tribal Welfare & PanchyatiRaj to the voters of Araku Parliamentary constituency, Kurupam Assembly constituency:& Rampachodavaram Assembly Constituencies Respectively.

Support CPI(M) and INDIA bloc Candidates

Pachipenta Appalanarsa in Araku Loksabha,Mandangi Ramana from Kurupam Assembly & Lotha Ramarao from Rampachodavaram Assembly Constituencies.

Dear Friends,

I appeal to all of you to vote for Pachipenta Appalanarsa,who is contesting as a Lok Sabha candidate in Araku Parliamentary constituency, from C.P.I.(M). He is the candidate of INDIAalliance. I am also requesting support to Mandangi Ramana from Kurupam Assembly constituency and Lotha Ramarao from Rampachodavaram Assembly Constituencies.

The present Central Government led by the BJP is doing every thing to undermine the basic tenets of the Indian Constitution such as Democracy, Secularism and Social Justice. The Forest Conservation Amendment Act, 2023 , enacted by this government is pernicious and it seeks to nullify all the hitherto accrued rights to Tribals under the Forest Rights Act, PESA Act, 1/70 Act etcand puts the lives of the tribals and the environment in jeopardy. It is, therefore, imperative to ensure the defeat of BJP in the coming Lok Sabha Elections.

I appeal to you that the only way to defeat BJP is to elect the INDIA Alliance, represented by P.Appalanarsa in Araku Parliamentary Constituency as well as Ramana from Kurupam Assembly constituency and Lotha Ramarao from Ramapachodavaram Assembly Constituencies.

V.Kishore Chandra Deo,
Former Union Minister for Tribal Welfare
& Panchayatiraj Government of India

Fort Kurupam, Distt. Vizianagaram, Andhra Pradesh - 535524
Cell : +91 9868180212

నిర్వాసితులను పట్టించుకోని వైసిపి, టిడిపి

- భూములు లాగేసుకుని రోడ్డున పడేశారంటున్న బాధితులు
- సిపిఎం పోరాటంతో మెరుగైన ప్యాకేజీ
- ఎన్నికల వేళ తోటపల్లి పోరాటంపై చర్చ

సుమారు 64వేల ఎకరాల సాగునీటి స్థిరీకరణతోపాటు ఉమ్మడి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో సుమారు 1.95లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన తోటపల్లి ప్రాజెక్టుకు 22గ్రామాల ప్రజానీకం పుట్టిపెరిగిన ఊళ్లు, తాత తండ్రుల నాటి భూములు త్యాగం చేశారు. సుమారు 20 ఏళ్లు కావచ్చింది. నిర్వాసితులకు సిపిఎం పోరాటంతో మెరుగైన ప్యాకేజీ అందినప్పటికీ పరిహారం విషయంలో అదుగో ఇదిగో అంటూ టిడిపి, నేటి వైసిపి పాలకులు మోసం చేశారు. తోతట్టు ప్రాంతాల్లో స్థలాలు కేటాయించడంతోపాటు ఇల్లు కట్టుకోవడానికి సరిపడినంత డబ్బులు కేటాయించకపోవడంతో ఇప్పటికీ ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేకపోయారు. ముంపు ప్రాంతంలో ఉన్నాయన్న పేరుతో గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిపేయడంతో తీవ్ర అస్థలు పడుతున్నారు.

అర్థాంతరంగా నిలిచిన ఇల్లు

తోటపల్లి నిర్వాసిత గ్రామం బాసంగి

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

2004లో చేపట్టిన తోటపల్లి ప్రాజెక్టులో 22గ్రామాలకు చెందిన వేలాది మంది ప్రజానీకం నిర్వాసితులుగా మారారు. నిర్వాసితులకు పునరావాస కల్పన విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులతోపాటు మారిన ప్రభుత్వాలన్నీ ఇదిగో అదిగో అంటూ ఏటా నిర్వాసితులను మోసం చేస్తునే వచ్చారు. ముఖ్యంగా పిన్నింటి రామినాయుడు వలస, బాసంగి గదబవలస, బాసంగి, దుగ్గి, పాతకల్లికోట గ్రామాలవారికి నేటికీ పునరావాసం కల్పించలేదు. సుమారు 3,500 కుటుంబాలవారు ఇళ్లకోసం ఎదురు చూస్తున్నారు. బాసంగి గదబలస నిర్వాసితులకు ఆ ఊరికి దూరంగా 2007లో 32.52ఎకరాలు అప్పట్లో కేటాయించారు. మొత్తం 776 ప్లాట్లుగా విభజించి, ఇప్పటి వరకు 252 మందికి పట్టాలు కూడా మంజూరు చేశారు. సిసి రోడ్లు నిర్మించారు. విద్యుత్ లైన్లు, తాగునీటి వంటి సదుపాయాలు కూడా కల్పించారు. ప్రభుత్వం చెల్లిస్తున్న రూ.53 వేలు వ్యయం సరిపోక ఇళ్లు నిర్మించు కోలేకపోయారు. నిర్మాణ సామగ్రి వ్యయం నేడు చాలావరకు పెరిగినా ఇళ్ల నిర్మాణ వ్యయాన్ని ప్రభుత్వం పెంచలేదు. ప్రభుత్వ ఇచ్చిన డబ్బులతో ఇళ్లు నిర్మించుకోలేక (మిగతా..3లో)

స్పందన లేదు

గత దశాబ్ద కాలంగా మా నిర్వాసితుల సమస్యలపై ఏ ఒక్క రాజకీయ పార్టీ, ఉన్నతాధికారులు స్పందించిన దాఖలాలు లేవు. ఇప్పటికే చాలా కుటుంబాలకు బిపిఎల్‌లో ఉండగా వారిని ఎపిఎల్‌గా మార్చి మాకు రావలసిన పరిహారాన్ని అందించని పరిస్థితి ఉంది.

- మర్రాపు అమరావతి

కుటుంబాల మధ్య సఖ్యత లేదు

గ్రామంలో కుటుంబాల మధ్య సఖ్యత లేకపోవడం ఒకింత జాప్యానికి కారణం కాగా అధికారులు నిర్లక్ష్యం మరికొంత ఉంది. దీంతో చేసేదిలేక రాజకీయ పార్టీలు చుట్టూ కాళ్ళరిగేల తిరిగి నిరాశతో ఎదురు చూస్తున్నాం.

- సామల పెంటమ్మ, మాజీ సర్పంచ్

కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్

ప్రజాశక్తి - నెల్లిమర్ల

సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరగడ రమేష్ కుమార్ కోరారు. గురువారం ఆయన ఇండియా వేదిక నాయకులతో కలిసి నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారికి ఎం. నూకరాజుకి అందజేశారు. అనంతరం ఇండియా వేదిక ఆధ్వర్యంలో సిపిఎం, సిపిఐ నాయకులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ ఇండియా వేదిక బలపర్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాష్ట్రం, ఉత్తరాంధ్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇండియా వేదిక ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తామన్నారు. గత 10ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి

ఎస్‌కోట : నామినేషన్ దాఖలు చేస్తున్న గేదెల

రాష్ట్రాన్ని దగా చేసి విభజన హామీలు, రాజధాని లేకుండా చేసిందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేస్తున్నాని హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం సిపిఎం, సిపిఐ నాయకులు కిల్లంపల్లి రామారావు, మొయిద పాపారావు మాట్లాడుతూ మతోన్మాద బిజెపిని గద్దెదించి ఇండియా వేదిక బల పర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్, వామ పక్షాల నాయకులు పాల్గొన్నారు.

గేదెల తిరుపతి నామినేషన్

జామి, శృంగవరపుకోట : కాంగ్రెస్ పార్టీ శృంగవరపుకోట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గేదెల తిరుపతి గురువారం నామినేషన్ వేశారు. తొలుత జామిలోని ఎల్లారమ్మ, కృష్ణుడు, శివాలయాల్లో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన శృంగవరపుకోట బయల్దేరి ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. తిరుపతికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి ఆధ్వర్యాన ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు పి.కామేశ్వరరావు, స్థానిక నాయకులు దేముడు, కాంగ్రెస్ నాయకులు మణిబాబు, నానాజి, చుక్క జగన్నాథం, త్రిపుర, పాల్గొన్నారు.

నేడు జామిలో బొత్స ప్రచారం

ప్రజాశక్తి - జామి

గొర్లె రవికుమార్

విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జామి గ్రామంలో శుక్రవారం సాయంత్రం పర్యటించ నున్నారు. ఈ మేరకు వైసిపి మండల కన్వీనర్ జి.రవికుమార్ స్థానిక విలేకర్లకు తెలిపారు. జామి గ్రామంలో బొత్స ఝాన్సీతోపాటు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ప్రచారంలో పాల్గొంటారు. వైసిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని, ప్రచారాన్ని జయప్రదం చేయాలని కోరారు.

మిరాకిల్ డీన్‌కు భీష్మాచార్య అవార్డు

ప్రజాశక్తి - భోగాపురం

మండలంలోని ముక్కాం సమీపంలోని మిరాకిల్ ఎడ్యుకేషనల్ సొసైటీ విద్యాసంస్థల డీన్ డాక్టర్ శ్రీనివాస బెహరాకు భీష్మాచార్య అవార్డు లభించింది. ఆంధ్ర యూనివర్సిటీలోని ఎపిసిటిఇ ప్రతినిధి డాక్టర్ బి చంద్రశేఖర్, విసి డాక్టర్ పివిజిడి ప్రసాద్ రెడ్డి, వివో విజన్ సిఇఒ డాక్టర్ గణేష్ నాగ్ చేతుల మీదుగా ఈ అవార్డును శ్రీనివాస బెహరా అందుకున్నారు. భారత ఎడ్యుకేషన్ ఎక్సలెన్సీ అవార్డుల్లో భాగంగా ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్వీస్ డైరెక్టర్ కృష్ణ ప్రసాద్, రవి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ అవార్డు వచ్చినందుకు కళాశాల డైరెక్టర్ వర్షిణి లోకం, ప్రిన్సిపల్ డాక్టర్ అర్జున్ రావు, విభాగ అధిపతులు, భోదన బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

ప్రజాశక్తి - నెల్లిమర్ల

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఎంపిపి అంబళ్ల సుధారాణి హితవు పలికారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే భూములు కబ్జా చేశారని పవన్ కళ్యాణ్ చెప్పడం హాస్యాస్పదమన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా ఏవరో రాసిచ్చిన స్క్రిప్ట్ చదవడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా పవన్ అసత్య ఆరోపణలు మానుకొని వాస్తవాలు మాట్లాడాలని హితవు పలికారు. కాగా వైసిపి ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక ఇలాంటి కారుకూతలు కూయడం మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

ప్రజాశక్తి-బొబ్బిలి

వేగావతి నది పరివాహక ప్రాంతాల నుంచి ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. మండలంలోని పారాది, పెంట, అలజంగి, కారాడ గ్రామాల్లో నది పరివాహక ప్రాంతాల్లో అనుమతులు లేకుండా ఇసుక తవ్వి ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. రెవెన్యూ, పోలీసు అధికారులు ఎన్నికల విధుల్లో ఉంటే ఇసుకాసురులు అక్రమంగా ఇసుక తవ్వి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

తడిచెత్తతో సేంద్రీయ ఎరువు

ప్రజాశక్తి-బొబ్బిలి

ఇళ్లలోనే తడి చెత్తతో సేంద్రీయ ఎరువు తయారు చేసుకుని పువ్వుల మొక్కలకు వినియోగించాలని మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి కోరారు. పట్టణంలోని రెడ్డికవీధి, అగురువీధి, చినబజారులో గురువారం పారిశుధ్య పనులను పరిశీలించారు. అపార్ట్‌మెంట్లలో నివశిస్తున్న వారితో మాట్లాడి తడి చెత్తతో సేంద్రీయ ఎరువు తయారు చేసుకుని పువ్వుల మొక్కలకు వాడాలని సూచించారు. కాలువలు, రోడ్డుపై చెత్త వేయకుండా పారిశుధ్య కార్మికులకు అందించాలన్నారు. ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని కార్మికులను ఆదేశించారు.

ఈదురు గాలులతో వర్షం

ప్రజాశక్తి-శృంగవరపుకోట

మండలంలో గురువారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన ఓ మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేసవి తాపానికి గురైన ప్రజలకు వర్షంతో ఉపశమనం లభించింది. ఈదురు గాలులతోపాటు వడగళ్లు కురవడంతో మామిడికాయలు రాలిపోయాయి. దీంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.

వేపాడ : మండలంలో గురువారం సాయంత్రం ఈదురు గాలులతో వర్షం కురిసింది. వారం రోజులుగా విపరీతమైన ఎండలతో ఇబ్బంది పడిన ప్రజలకు కాస్తా ఉపశమనం లభించింది.

టిడిపిలోకి 60 కుటుంబాలు

ప్రజాశక్తి - పూసపాటిరేగ

మండలంలోని పతివాడ పంచాయతీ తమ్మయ్యపాలెంలో వైసిపికి చెందిన 40 కుటుంబాలుతో పాటు తిప్పలవలస పంచాయతీలోని 20 కుటుంబాలు గురువారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి పతివాడ తమ్మునాయుడు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పతివాడ తమ్మునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మహంతి శంకరరావు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కర్రోతు బంగారాజు మాట్లాడుతూ టిడిపి, చంద్రబాబు పథకాలపై నమ్మకంతో మత్స్యకారులంతా పార్టీలోకి వస్తున్నారన్నారు. ప్రభుత్వం రాగానే మత్స్యకారుల కోసం కృషి చేస్తామన్నారు. జట్టీ నిర్మాణం వేగవంతం చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దంగా భూలోకా, పసుపులేటి గోపి, ఆకిరి ప్రసాదరావు, బర్రి నూకరాజు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-బొబ్బిలి

మేడేను జయప్రదం చేయాలని పట్టణ కళాసీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బోగాది అప్పలస్వామి, డి.వర్మ కోరారు. కళాసీ సంఘం కార్యాలయంలో గురువారం మేడే వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు పోరాటం చేసేందుకు మే ఒకటో తేదిన మధ్యాహ్నం 3 గంటలకు భారీ ర్యాలీ నిర్వహించి, సాయంత్రం 5 గంటలకు తాండ్ర పాపారాయుడు విగ్రహం జంక్షన్లో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. బహిరంగ సభకు రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ, ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షులు గణేష్ పండా హాజరవుతారని తెలిపారు. ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కళాసీ సంఘం నాయకులు వై.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించండి : బడ్డుకొండ

ప్రజాశక్తి - నెల్లిమర్ల

సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని మరోసారి గెలిపించి మరింత అభివృద్ధికి సహకరించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పల నాయుడు అన్నారు. గురువారం మండలంలోని ఒమ్మి, నగర పంచాయతీ పరిధి గాంధీ నగర్ కాలనీలో ఎమ్మెల్సీ సురేష్‌బాబుతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సంద ర్భంగా వారు ఇంటింటికి వెళ్లి మరింత అభివృద్ధికి ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యేగా తనను, ఎమ్‌పిగా బెల్లాన చంద్రశేఖర్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ఎంపిపి అంబళ్ల సుధారాణి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ళ శ్రీరాములు నాయుడు, వైసిపి మండల అధ్యక్షులు చనమల్ల వెంకట రమణ, జడ్‌పిటిసి గదల సన్యాసి నాయుడు, వైస్ ఎంపిపి పతివాడ సత్య నారాయణ, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రేగాన శ్రీనివాస రావు పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

డెంకాడ: త్వరలో జరగబోవు ఎన్నికల్లో వైసిపికి మరొకసారి

నెల్లిమర్ల: ప్రచార సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ

అవకాశం ఇవ్వాలని ఎంపిపి బంటుపల్లి వెంకట వాసుదేవ రావు, జోనల్ టు ఐటీ విభాగం ఇంఛార్జి, ఎమ్మెల్యే తనయుడు మణిదీప్ ప్రజలను కోరారు. మండలంలోని మోపాడ గ్రామ ంలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పల నాయుడుకు, ఎమ్‌పి అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బడ్డు కొండ రమేష్ నాయుడు, వైస్ సర్పంచ్ బంటు పల్లి సత్యమ నాయుడు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పాల్గొన్నారు.

ఆఖరి రోజు 46 నామినేషన్లు

ప్రజాశక్తి- విజయనగరం కోట

నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. చివరిరోజు గురువారం ఎంపి స్థానానికి 5, అసెంబ్లీ స్థానాలకు 41 నామినేషన్లు దాఖలయ్యాయి. విజయనగరం పార్లమెంటు స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా మరిశర్ల కృష్ణమూర్తి నాయుడు, టిడిపి అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడు, స్వతంత్ర అభ్యర్థిగా అల్లు శ్రీరాములు, జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా ఇప్పిలి అప్పలనాయుడు, స్వతంత్ర అభ్యర్థిగా తాడ్డి ఆదినారాయణ ఒక్కో సెట్ నామినేషన్ పత్రాలను, పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి అందజేశారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాల నుంచి మొత్తం 38 మంది 41 నామినేషన్ల సెట్లను ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అందజేశారు.

నెల్లిమర్లలో 27 నామినేషన్లు

నెల్లిమర్ల : నెల్లిమర్ల అసెంబ్లీ స్థానానికి నామినేషన్ల ఘట్టం పూర్తయిందని రిటర్నింగ్ అధికారి ఎం.నూకరాజు, ఎఆర్ఒ డి.ధర్మ రాజు గురువారం తెలిపారు. నామినేషన్ల చివరి రోజుకి ఆయా పార్టీల నుంచి 16మంది అభ్యర్థులు 27నామినేషన్లు దాఖలు చేశారని చెప్పారు. ఎన్నికల సాధారణ పరిశీలకులుగా హనిష్ చాబ్రా నియమించగా ఆయన నామినేషన్ల పరిశీలన చేస్తారని తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల పరిశీలన జరుగుతుంది కాబట్టి నామినేషన్ వేసిన అభ్యర్థులు హాజరు కావాలని కోరారు.

శృంగవరపుకోటలో 26 నామినేషన్లు

శంగవరపుకోట : శృంగవరపుకోట అసెంబ్లీ నియోజకవర్గానికి 26 నామినేషన్లు దాఖలయ్యాయి. వైసిపి అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు-4, బోదల అప్పలనాయుడు-1, టిడిపి అభ్యర్థి కోళ్ల లలితకుమారి -3, గొంప సత్యవతి-2, కాంగ్రెస్ అభ్యర్థి గేదెల తిరుపతి-3 నామినేషన్లు వేశారు. శుక్రవారం నామినేషన్ల పరిశీలన ఉంటుందని ఆర్ఒ మురళీకృష్ణ తెలిపారు.

బొబ్బిలి నియోజకవర్గంలో 27 నామినేషన్లు

బొబ్బిలి : బొబ్బిలి నియోజకవర్గంలో 27 నామినేషన్లు పడ్డాయి. వైసిపి అభ్యర్థి శంబంగి వెంకట చిన అప్పలనాయుడు-3, శంబంగి శ్రీకాంత్-3, టిడిపి అభ్యర్థి బేబినాయన -4, ఆయన సతీమణి శిల్ప-4, కాంగ్రెస్ అభ్యర్థి మరిపి విద్యాసాగర్ -2, ముగడ వెంకట రమణ-4, నవ భారత్ నిర్మాణ సేవా పార్టీ, సమాజ్ వాదీ పార్టీ, జైభీమ్‌రావ్ భారత్ పార్టీ, బిఎస్‌పి నుంచి ఒక్కొక్కటి, మరో ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేశారు. వీటిని శుక్రవారం పరిశీలించనున్నారు.

ఆఖరి రోజు ఐదు నామినేషన్లు

ఆఖరి రోజు గురువారం ఐదు నామినేషన్లు పడ్డాయి. టిడిపి అభ్యర్థి బేబినాయన, ఆయన సతీమణి శిల్ప, బిఎస్‌పి అభ్యర్థి ఎస్.రమణ, జైభీమ్ రావ్ భారత్ పార్టీ అభ్యర్థి ఎం.వెంకటరమణ, స్వతంత్ర అభ్యర్థిగా ఎ.ప్రశాంత్ నామినేషన్లు దాఖలు చేశారు.

గజపతినగరంలో 25 నామినేషన్లు

గజపతినగరం : గజపతినగరం నియోజకవర్గంలో మొత్తం 25 నామినేషన్లు దాఖలయ్యాయి. వైసిపి అభ్యర్థి బొత్స అప్పలనర్సయ్య-3, బొత్స దేవిఅనురాధ-1, టిడిపి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్-4, కొండపల్లి లక్ష్మీసింధు-2, కాంగ్రెస్ అభ్యర్థి డోల శ్రీనివాస్-1 నామినేషన్లు వేశారు. చివరిరోజు గురువారం ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి.

అధికారంలోకి వస్తే వలసల నివారణ

ప్రజాశక్తి - నెల్లిమర్ల

సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయం సాధిస్తే వలసలు నివారణకు కృషి చేస్తామని తనకు గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని టిడిపి, జనసేన, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లోకం మాధవి, టిడిపి రాష్ట్ర పరిశీలకులు సువ్వాడ రవి శేఖర్ అన్నారు. ఎన్నికల శంఖారావంలో భాగంగా గురువారం మండలంలోని బొప్పడాం, పినతరిమి, బుచ్చన్న పేట, మధుపాడ, జోగిరాజు పేట గ్రామాలలో ఆమె టిడిపి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఉపాధి హామీ కూలీల దగ్గరరికి వెళ్లి ఈ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా లోకం నాగమధవి, ఎంపి అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడులను గెలిపించాలని కోరారు. టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డెంకాడ మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, పార్లమెంట్ అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షులు బొంతు వెంకటరమణ, రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి పోతుల రాజప్పన్న, మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లం శ్రీను, రామతీర్థం మాజీ సర్పంచ్ తాడ్డి సత్యనారాయణ, జనసేన మండల కోఆర్డినేటర్ కరుమజ్జి గోవింద్, టిడిపి అధికార ప్రతినిధి దనాన్న రామూర్తి, అంబల్ల అప్పలనాయుడు, గదల

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న లోకం మాధవి

అచ్చంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసితులను పట్టించుకోని వైసిపి, టిడిపి

(మొదటిపేజీ తరువాయి)

పునరావాస గ్రామాల ప్రజానీకం ఇబ్బంది పడుతుంటే, కనీస సదుపాయాలకు నోచుకోక నిర్వాసిత గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. అప్పుచేసి కట్టుకున్నవారికి బిల్లులు కూడా మంజూరు చేయలేదు. దీంతో, సుమారు 15ఏళ్ల క్రితం నిర్మించిన సిమెంట్ రోడ్లు ఇప్పటికే పూర్తిగా పాడైపోయాయి. దీనికి ఆనుకుని బిత్తరపాడు నిర్వాసితులకు స్థలాలు కేటాయించారు. ఇదంతా లోతట్టు ప్రాంతం కావడంతో పక్కనేవున్న రోడ్లకు సమాంతరంగా మార్చుకోవడానికే రూ.లక్షలు ఖర్చుచేయాల్సిన పరిస్థితి. దీంతో, ఇక్కడి వారు కూడా నిర్మాణాలు పూర్తిస్థాయిలో చేపట్టలేకపోయారు. ప్రాజెక్టు పరిధిలోవున్నాయన్న పేరుతో ఈ గ్రామాల్లో మరమ్మతులకు గురైన రోడ్లు, కాలువలు, అంగన్‌వాడీ, పాఠశాల భవనాలు కూడా బాగుచేయలేదు. గ్రామాల్లో తాగునీటి అవసరాలు పెరిగినప్పటికీ కొత్తగా బోర్లు మంజూరు చేయడం లేదు. అత్యవసర పరిస్థితుల్లో అబులెన్సులు కూడా ఆయా గ్రామాలకు వెల్లే పరిస్థితి లేదు.

పునరావాస గ్రామాల్లోనూ సమస్యలు కోకొల్లాలుగా ఉన్నాయి. సుమారు 500కుటుంబాల వారు ఇళ్లు నిర్మించుకోలేకపోయారు. సుమారు వెయ్యి కుటుంబాల వారికి స్థలం కల్పించలేదు. నందివానివలసలో పాత ఇళ్లకు నష్టపరిహారం చెల్లించలేదు. పలు గ్రామాల్లో రామాలయాలు, చర్చిలకు నష్టపరిహారం ఇవ్వలేదు. 2005లో చేపట్టిన సోషల్ అకడమిక్ సర్వేలో 200కుటుంబాలవారు బతుకు తెరువుకోసం వివిధ ప్రాంతాలకు వలసవెళ్లినట్టు గుర్తించారు. వీరందరికీ ఇళ్ల స్థలాలు కల్పిస్తామని అప్పట్లో ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ ఆచరణకు నోచుకోలేదు. దీంతో, వారంతా నిలువనీడలేక అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యలన్నింటిపైనా తోటపల్లి నిర్వాసితుల సంఘం ఆధ్వర్యాన ఇటీవల పార్వతీపురం ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట గడిచిన మూడు దశాబ్ధాలుగా అనేక సార్లు ధర్నాలు, నిరాహార దీక్షలు చేపట్టారు. అయినా పాలకుల్లో చలనం రాలేదు. ఈ సమస్యను అధికార, ప్రతిపక్ష నాయకులు ఎన్నికల్లో హామీగా ఉపయోగించు కోవడం పరిపాటిగా మారుతోంది.

నిర్వాసితుల కోసం జైళ్లకు వెళ్లిన సిపిఎం నాయకులు

నిర్వాసితులకు పునరావసం కల్పించేవరకు గ్రామాలు ఖాళీ చేసేది లేదంటూ ప్రాజెక్టు చేపట్టిన తొలినాళ్లలోనే సిపిఎం పెద్దపెత్తున పోటం చేసింది. దీంతో, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి, అప్పటి ఉమ్మడి విజయనగరం జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా వున్న కీర్తిశేషులు రెడ్డి శ్రీరామ్మూర్తి, ప్రాజెక్టు నిర్వాసితుల సంఘం రాష్ట్ర నాయకులు బంటుదాసు సహా 17మంది నాయకులపై అప్పటి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించింది. దీంతో, వీరంతా సెంట్రల్ జైలుకు వెళ్లాల్సివచ్చింది. ఫలితంగానే పునరావాసం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. మిగిలిన సమస్యలపైనా సిపిఎం రాజీలేని పోరాటం నిర్వహిస్తోంది. ఈ పోరాటం రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల నిర్వాసితులకు స్పూర్తిదాయకంగా నిలిచింది.

1న బొబ్బిలిలో సిఎం ప్రచారసభ

ప్రజాశక్తి-బొబ్బిలి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మే 1న బొబ్బిలిలో ఎన్నికల ప్రచార సభ నిర్వహించనున్నారు. ఆరోజు ఉదయం 10గంటలకు జరగనున్న సభకు నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజక`వర్గ ముఖ్య నాయకులతో పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు సమావేశం నిర్వహించనున్నారు. సమావేశంలో బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చించనున్నారు

అంచనాలకు మించి ఆదరణ : అదితి

ప్రజాశక్తి-విజయనగరంకోట

విజయనగరంలో జరిగిన ప్రజాగళం సభ అంచనాలకు మించి విజయవంతమైందని టిడిపి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. సభను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గురువారం అశోక్‌బంగ్లాలో ఆమె విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అనుకున్న సమయానికి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రాలేక పోయినప్పటికీ సభ వద్దకు చేరుకున్న టిడిపి అబిమానులు, కార్యకర్తలు సభను జయప్రదం చేశారని తెలిపారు. జనసంద్రం చూస్తుంటే కూటమి విజయం తథ్యమని అన్నారు. మే 13న జరిగే న్నికల్లో టిడిపి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, పట్టణ కార్యదర్శి బంగారు బాబు,కంది మురళి నాయుడు, కాళ్ల గౌరీ శంకర్, విజయనగరం పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు బేగం తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా.. మహిళ దుర్మరణం

ప్రజాశక్తి - వంగర

ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో మన్యం జిల్లా బలిజిపేట మండలం పెదపెంకికి చెందిన యాకల సత్తమ్మ (50) దుర్మరణం చెందగా నాలుగేళ్ల చిన్నారితో సహ 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు వంగర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెదపెంకి, గళావల్లి గ్రామాలకు చెందిన వారితో పాటు, తెర్లాం మండలం కాలంరాజుపేటకు చెందిన వారు వంగర మండలం పటువర్ధనంలో జరిగిన ఓ వివాహానికి వచ్చారు. ట్రాక్టర్‌లో తిరిగి ప్రయాణిస్తుండగా గ్రామ సమీపంలో బోల్తా పడింది. దీంతో పెదపెంకికి చెందిన సత్తమ్మ ట్రాక్టర్ ట్రక్కు కింద పడి దుర్మరణం చెందింది. పడాల లక్ష్మి, పడాల సత్యం, ముగడ పైడమ్మ, నాగళ్ళ పారమ్మ, యకల సన్యాసి, యాకల లీలతోపాటు మరికొందరికి గాయపడ్డారు. స్థానికులు 108కి సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న వంగర, బలిజి పేట అంబులెన్స్‌లు రాజాంలో గల ఓ ప్రైవేట్ ఆసుపత్రికి క్షత గాత్రులను తరలించారు. విషయం తెలుసుకున్న వంగర ఎస్ఐ వైవి జనార్ధన్ ఘటన స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేస్తు న్నారు. రాజాం రూరల్ సిఐ ఎస్ శ్రీనివాస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వద్దకు వెళ్లి పరిశీలించి వివరాలు నమోదు చేశారు.

బైక్ ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి -విజయనగరం కోట

స్థానిక కలెక్టర్ కార్యాలయం సమీపంలోని శ్రీనివాసరావు ఆస్పత్రి ఎదురుగా రోడ్డుపై బైక్ ఢీకొని గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందాడు. గురువారం ఉదయం గుర్తు తెలియని వాహనం అతన్ని ఢీకొని వెళ్లిపోయినట్లు ఒకటో పట్టణ సిఐ వెంకటరావు తెలిపారు. కేసు నమోదు చేసి ఎస్ఐ నరేష్ దర్యాప్తు చేస్తున్నారని ఆయన వెల్లడించారు.

IN THE HONOURABLE COURT OF THE 1st ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VIZIANAGARAM.
O.S. 414/2023, I.A. 220/2024

Between:
Sri.Rongali Appa Rao .... Plaintiff
And:
Sri Sippili Murali Krishna .....Defendant

THE DEFENDANT IS:
Sri Sippili Murali Krishna S/o Appala Swamy, Employee, Vizianagaram Muncipal Corporation, Hindu, aged about 42 years, R/o Neelamarajupeta village, Saripalli panchayat, Nellimarla mandal, Vizianagaram District.

Please take notice that the above named plaintiff filed the above Suit 414/2023 against you for recovery of suit promissory note dt.06-03-2022 along with interest against you and the matter coming for your appearance and stands posted to **24-06-2024,** on that day your personally or through your Advocate attend before the Honorable Court at **10-30 A.M.,** failing which the Honorable Court will be heard and determined in your absence exparte as per Law.

P.S.R.MURTHY
Advocate
Vizianagaram
94403 45113

జెఇఇ మెయిన్స్‌లో మెరిసిన విద్యార్థులు

(మొదటిపేజీ తరువాయి)

కాలేజీ అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు. నగరంలోని తోటపాలెంలోగల కలాం కళాశాల విద్యార్థులు జె.చైతన్య 5214, ఆర్.లీలాపవన్ 14,354వ ర్యాంకులు సాధించారు.

బొబ్బిలి : జెఇఇ మెయిన్స్ పరీక్షలలో సింగిరెడ్డి ఢిల్లీశ్వరరావు ప్రతిభ కనబరిచాడు. పట్టణ ంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన సింగిరెడ్డి త్రినాథ, శ్రీదేవి దంపతుల కుమారుడు ఢిల్లీశ్వర రావు 99.05 పర్సంటైల్ సాధించాడు. ఢిల్లీశ్వర రావు జెఇఇ మెయిన్స్‌లో ప్రతిభ కనబరచడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వీరఘట్టం: మండలంలోని రేగులపాడుకు చెందిన మెరుగుల యశస్వి జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో 99.64శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. ఓపెన్ జనరల్ ర్యాంకు 5723 కాగా, ఒబిసి 1196 ర్యాంకు సాధించారు. ?

సత్తా చాటిన సంజయ్ చక్రవర్తి

మండలంలోని తెట్టంగికి చెందిన అముజూరు సంజయ్ చక్రవర్తి జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో 99.15 శాతంతో ఉత్తీర్ణత సాధించి సత్తాచాటాడు. చక్రవర్తి తల్లిదండ్రులు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు.

నామినేషన్ల పర్వం.. సమాప్తం

(మొదటిపేజీ తరువాయి)

లోహ ఆభరణాలు, రూ.75.13 లక్షల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముగ్గురు అధికారులతో జిల్లా గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ ప్రతీరోజు ఉదయం 11 గంటలకు సమావేశమై, సీజ్ చేసిన వాటిపై చర్చిస్తుందని తెలిపారు. వీటిలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించినవైతే సీజ్ చేసి, కేసు నమోదు చేస్తామని తెలిపారు. సాధారణ ప్రజలకు చెందినవైతే, వాటి ఆధారాలను పరిశీలించి విడుదల చేస్తారని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, సర్వైలెన్స్ టీమ్స్, చెక్ పోస్టుల్లో, పోలీసు చెక్‌పోస్టుల్లో సీజ్ చేసిన నగదు, వస్తువులకు సంబంధించి జెడ్‌పి సిఇఒ ఆధ్వర్యంలోని ఈ గ్రీవెన్స్ కమిటీని సంప్రదించాలని సూచించారు. జిల్లాకు ఎన్నికల పరిశీలకు లను నియమించామని, వీరిని నేరుగా కలిసి ఫిర్యాదు చేసుకొనే అవకాశం కూడా ఉందని కలెక్టర్ తెలిపారు.

ప్రకటన

నేను అనగా ఆకుల సీతారామరాజు ఊరఫ్ గోవింద అను నేను దిగువవీధి, గాజులరేగ విజయనగరం కాపురస్తుడను నాకు ముద్దుగా పేరు ఆకుల గోవింద అను కలదు. పేరు వేరుకగా ఆధార్‌కార్డులో మరియు పాన్‌కోర్డులో సీతారామరాజుగా నమోదు అయినది. కావున ఆకుల గోవింద మరియు ఆకుల సీతారామరాజు అను రెండుగా పిలవబడును. కావున గోవింద మరియు సీతారామరాజు అను రెండుపేర్లు ఒక్కరే అని తెలియజేయడమైనది. కావున పై పేర్లుగల వ్యక్తికి ఎటువంటి ఆక్షేపణలు, అడ్డంకులు ఉన్నా తెలియజేయగలరు. కావున పై రెండు పేర్లు గల అసామి ఒక్కరే.

A.Sitharama Raju @ A.Govindh
Cell: 9440382930

IN THE HONORABLE COURT OF THE SENIOR CIVIL JUDGE VIZIANAGARAM
I.P. 05/2024 AT VIZIANAGARAM

Between:
Gadi Rajamani, W/o Late G.V.N.Prasad, Hindu, aged about 45 years, residing at LIG-28 SRIGOWRI THANUJA NILAYAM, Near Seven temples BABAMETTA, Vizianagaram District. ....Petitioner
And:
01. Boodi Chennakesava Rao (shekar), S/o Pydi Raju, Hindu, aged about 48 years, Leanding Business, Raja veedhi, Gajularega, Vizianagaram District.
02. Beesapu Shyamala Rao S/o Late Murali, Hindu, aged about 37 years, Auto Driver, Devangula Veedhi, Dasannapeta, Vizianagaram District.
03. Gare Ramu C/o G.Sanyasamma, Hindu, aged about 38 years, Boutique, RVR Boutique, OPP:- Apollo Medical, near carshed Junction, Vishakapatanam District.
04. Challa Uma W/o Late Jagga Rao, Hindu, aged about 46 years, Pan Shop, 23-7-7, Baradwaja Nilayam Oruganti Vari Veedhi, Vizianagaram District.
05. TigutiTammaji Srinivas S/o Late Peddiraju, Hindu, aged about 52 years, Business, Gundalavariveedhi Near Kota Junction, Vizianagaram District.
06. Yenninti Jaya Prakash Eswara Venkatesh, S/o Late Malleswara Rao, Hindu, aged about 32 years, Business, Plot No-101, Vinayaka Residency, Nalla Veedi, Vizianagaram District.
07. Renuka Aliyas Chanti, C/O papayamma, Hindu, aged about 50 years, Business, 2nd Floor Door No 24- 11-23 Kameswari Nilayam, Near Satyanarayana Swamy Temple, Maharani Peta, Vizianagaram District.
..........Respondents

NOTICE

పై నెంబర్ ఐపి 05/2024లో పిటీషనర్ ఇందలి రెస్పాండెంట్లు వద్ద నుండి ఋణములు తీసుకుని దరిమిలా ఋణములను తీర్చలేక దివాలా తీసినందున అందుకు పిటిషనరు ఇన్సాల్వెంట్ పర్సన్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ దాఖలు చేసిన పై వాజ్యము **తేదీ 07/05/24**కి వాయిదా వేసి ఉన్నది. కావున అందుకు ఎవరికైనా ఎటువంటి ఆక్షేపణలున్న ఎడల పై కోర్టుఎదుట **తేదీ 07/05/24న ఉదయం 10:30 గం॥**లకు హాజరు అయివారి ఆక్షేపణలు తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమంగా కోర్టు తీర్మాణం చేయబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

// బై కోర్టు ఆర్డర్//

Sri. Ganti Raghavendra Rao
Advocate for Petitioner,
Vizianagaram

కణపాకలో కోలగట్ల ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరంలోని 46వ డివిజన్ కణపాక ప్రాంతంలో వైసిపి అభ్యర్థి కోలగట్ల వీరభద్రస్వామి, ఆయన కుమార్తె, అల్లుడితో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్లపాటు ఆయన ప్రజలకు అందించిన ఉత్తమ సేవలు మౌలిక సదుపాయాల కల్పన పట్ల ఆదరణ చూపుతున్నారన్నారు. మరోసారి ఆయనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతారని తెలిపారు. కార్పొరేటర్ బొద్దూరు గోవిందమ్మ, బొద్దూరు లక్ష్మణరావు, దొంతల శ్రీను, పతివాడ నారాయణరావు, తవుడు, కె. రవి, తారకేశ్వరరావు, ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE 1st ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VIZIANAGARAM.
O.S. 448 /2022

Between:
Sri.Rongali Appa Rao ......Plaintiff
And:
Sri Damodara Tulasi Rao ... Defendant

THE DEFENDANT IS:
Sri Damodara Tulasi Rao S/o Trinadha Rao, Employee in Z.P Office, Hindu, aged about 52 years, Vizianagaram town and District., presently working at M.D.O Office, Gantyada mandal, Vizianagaram District.

Please take notice that the above named plaintiff filed the above Suit 448 /2022 against you for recovery of suit promissory note dt.06-06-2021 along with interest against you and the matter coming for your appearance and stands posted to **16-05-2024,** on that day your personally or through your Advocate attend before the Honorable Court at **10-30 A.M.,** failing which the Honorable Court will be heard and determined in your absence exparte as per Law.

P.S.R.MURTHY
Advocate
Vizianagaram
94403 45113

మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
EP 7/2023 OS 18/2019

Between:
దొడ్ల వెంకట క్రిష్ణ కుమార్ ......DHR/వాది
And:
తెంటు భాస్కరరావు (died) .....JDR's/ప్రతివాద్లు
R2. తెంటు పద్మజ W/o లేటు భాస్కరరావు, తెంటువలస గ్రామం, బాడంగి మండలం, విజయనగరం జిల్లా.
R3. తెంటు శ్రీనివాసరావు S/o లేటు భాస్కరరావు
-Rest-ditto-

పై నెంబరు అమలులో 1వ JDR అయిన తెంటు భాస్కరరావు గారి యొక్క ముఖ్య వారసులు మీరు అయినందున తే 08-02-2023దీ క్రయ దస్తావేజు యొక్క షెడ్యూలు దాఖలా ఆస్తి మీ యొక్క స్వాధీన అనుభవములో ఉన్నందున సదరు ఆస్తిని యిందలి DHR పై నెంబరు దావాలో తే 04-01-2021దీ డిక్రీ ప్రకారం అమలు దాఖలు చేసియున్నారు. కావున సదరు అమలులో లేటు తెంటు భాస్కరరావు గారి వారసులుగా నమోదు కోరుతు EA 46/2023 దాఖలు చేసియున్నారు. సదరు పిటిషను మీ యొక్క హాజరు నిమిత్తం **తే 19-06-2024దీ**కి వాయిదా అయివున్నది. కావున వాయిదా తేదీ **ఉదయం 10-30 గం॥**లకు పై కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలు వ్రాతపూర్వకంగా తెలియచేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మాణము కాబడునని తెలియచేయడమైనది.

//కోర్టు వారి ఆర్డరు ప్రకారం//

ఎన్.జగదీశ్వరరావు
వాది తరపు న్యాయవాది,
బొబ్బిలి, సెల్:9440980289

బొబ్బిలి
తే 25.4.2024ది

మహారాజశ్రీ బొబ్బిలి అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. 228/2022

Between:
Kovvuri Satish Prabhakara Reddy ....వాది
And:
Kella Chinnammalu etc ....ప్రతివాద్లు
To
D2, కెల్ల రమణ S/o లేటు సూర్యనారాయణ, R/o D.No. 1-14/A, తెలకలవీధి, కోమటిపల్లి గ్రామం, బొబ్బిలి మండలం.
D3, కెల్ల గురుమూర్తి S/o లేటు సూర్యనారాయణ, -
Rest- ditto-

మీ తండ్రి గారు అయిన కెల్ల సూర్యనారాయణ మీకు బొబ్బిలి మండలం, జగన్నాధపురం గ్రామం, పాత నెంబరు 144, సర్వే నెంబరు-7/21, య 0.25 సెంట్లు, 18/3 య 0.55 సెంట్లు పల్లం భూమిని తే 20.8.2015దీన రిజిష్టర్డు దస్తావేజు మూలంగా తనఖా పెట్టియున్నారు. సదరు తనఖా పైకం రాబట్టు నిమిత్తం వాది మీపై యి దావా దాఖలు చేసియున్నారు. పై నెంబరు దావా **తే 10-05-2024దీ**కి మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయి వున్నది. కావున వాయిదా తేదీ **ఉదయం 10-30 గంటల**కు పై కోర్టులో స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై వ్రాతపూర్వకంగా మీ యొక్క ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మాణం చేయబడునని తెలియజేయడమైనది.

//కోర్టు వారి ఆర్డరు ప్రకారం//

ఎన్.జగదీశ్వరరావు
వాది తరపు న్యాయవాది,
బొబ్బిలి, సెల్:9440980289

బొబ్బిలి
తే 25.4.2024ది

పోరాటాల వారధి సిపిఎం

ఎన్నికల ప్రచారంలో కురుపాం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ

గుమ్మలక్ష్మీపురం.. ప్రచారం చేస్తున్న సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ

ప్రజాశక్తి - గరుగుబిల్లి

దళితులు, గిరిజనులు, పేదలు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు, మహిళలు, మైనార్టీలు తదితరుల సమస్యలు, హక్కుల కోసం నిరంతరం పోరాడే వారధి సిపిఎం అని, ఆ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కురుపాం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి మండంగి రమణ కోరారు. మండలంలోని ఉల్లిభద్ర, సుంకి, ఖడ్గవలస, నాగూరు, లకనాపురం, రావివలస, దత్తివలస తదితర గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించి తన గెలుపునకు ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో బిజెపి మతోన్మాద ప్రమాదం రోజురోజుకు పెరుగుతుందని, రాజ్యాంగాన్ని మార్చి నియంతృత్వాన్ని దేశంలో అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి బిజెపికి తొత్తులుగా రాష్ట్రంలోని తెలుగుదేశం, వైసిపి, జనసేన వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. దేశ భవిష్యత్తు కోసం, చదువుకున్న యువతకు ఉపాధి కల్పించేందుకు, ఉపాధి హామీ చట్టం పరిరక్షించుకునేందుకు ఇండియాబ్లాక్ లో భాగంగా సిపిఎం అభ్యర్థులుగా కురుపాం అసెంబ్లీ నియోజకవర్గానికి ముండంగి రమణ, అరకు పార్లమెంట్ నియోజకవర్గానికి పి.అప్పలనరస పోటీ చేస్తున్నారని, వీరిద్దరికీ సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో సిపిఎం నాయకులు బివి రమణ, కరణం రవీంద్ర, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బోను శంకర్రావు తదితరులు మాట్లాడారు.

గుమ్మలక్ష్మీపురం : ఇండియా కూటమి బలపర్చిన సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మండంగి రమణ గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలో గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పులిగూడలో ఇంటింటికి వెళ్లి తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నేటి పాలకుల స్వార్థపూరిత విధానాలతో గిరిజనుల హక్కులు చట్టాలకు రక్షణ లేకుండా పోయింది అన్నారు. టిడిపి, వైసిపి హయాంలో గిరిజనాభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోలక అవినాష్, బిడ్డిక ఆడిత్ తదితరులు ఉన్నారు.

కొమరాడ : రాష్ట్రానికి ద్రోహం చేసే బిజెపి, దాని మిత్రపక్షాలతో పాటు అధికార వైసిపిని ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వి.ఇందిర పిలుపునిచ్చారు. మండలంలోని గిరిజన మారుమూరు ప్రాంతాల్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి ఆధ్వర్యంలో మండలంలోని చోళ్లపదం, రెబ్బలో ఇంటింటి ప్రచారం చేశారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా అన్నివేళలా నికరంగా పోరాడుతున్న సిపిఎం అభ్యర్థులుగా కురుపాం అసెంబ్లీకి స్థానానికి మండంగి రమణ, అరకు పార్లమెంటరీ స్థానానికి పాచిపెంట అప్పలనరస పోటీ చేస్తున్నారని తెలిపారు. వీరి గుర్తు సుత్తి, కొడవలి, నక్షత్రం కావున ఈ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో పలువురు గిరిజన యువకులు పాల్గొన్నారు.

'గుర్లగెడ్డ'పై పాతికేళ్లుగా నిర్లక్ష్యం

పాలకులపై సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని ఆగ్రహం ● అరకు ఎంపి అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి-మెంటాడ

5 వేల ఎకరాలకు సాగునీరు అందించే గుర్లగెడ్డ ప్రాజెక్టుపై పాతికేళ్లుగా పాలకులు నిర్లక్ష్యం వహించారని సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ధ్వజమెత్తారు. ఇప్పటివరకు మారిన పాలకులు ప్రాజెక్టు నిర్మాణం ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. సిపిఎం అరకు పార్లమెంట్ అభ్యర్థి పాచిపెంట అప్పలనర్సకు మద్దతుగా మెంటాడ మండలం ఆగూరు, వాణిజ, గుర్ల గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పాలకులు మారినా ఇక్కడి ప్రాంతం, ప్రజల అభివృద్ధిలో మాత్రం మార్పు రాలేదన్నారు. సుమారు 10 గ్రామాల్లో 5 వేల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు నేడు నిరుపయోగంగా పోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. అందుకు పాలకుల నిర్లక్ష్య వైఖరే కారణమని విరుచుకుపడ్డారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం అనుసరించే విధానాల వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలందరికీ ఉపయోగపడే ఉపాధిహామీ చట్టం నేడు నీరుగారిపోతుందని తెలిపారు. దళితులు, గిరిజనులకు ఉపయోగపడే చట్టాలను కాలరాసి, వారి హక్కులను హరిస్తోందని విరుచుకుపడ్డారు. ఇటువంటి బిజెపి.. కూటమితో జతకట్టి నేడు ఓట్లు అడగటానికి వస్తోందని దుయ్యబట్టారు. ప్రజలు వారి మాయదారి ప్రచారాలకు మోసపోవద్దని విజ్ఞప్తిచేశారు. ఈ ప్రాంత అభివృద్ధికి సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గొర్లె శ్రీను, నాయకులు రాకోటి రాములు, రాకోటి హరికృష్ణ వేణి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ

మల్లమ్మపేటలో బేబినాయన ప్రచారం

ప్రచారంలో పాల్గొన్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన, నాయకులు

ప్రజాశక్తి-బొబ్బిలి

మున్సిపాలిటీలోని మల్లమ్మపేటలో గురువారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయన ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎమ్‌పిగా కలిశెట్టి అప్పలనాయుడును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధి, ఉపాధి కల్పనలో వైసిపి ఘోరంగా విఫలమైందని, రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. ప్రచారంలో జనసేన నాయకులు గిరడ అప్పలస్వామి, బాబు పాలూరి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గెంబలి శ్రీనివాసరావు, కౌన్సిలర్ కె.లక్ష్మి, టిడిపి నాయకులు కె.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
విజయనగరం-మన్యం
శుక్రవారం
26 ఏప్రిల్ 2024

ఏజెన్సీలో ఉపాధి కరువు

పరిశ్రమలు లేవు ● వలస పోతున్న గిరిజన యువత

ఊరిలో పనిలేదు... పోడు పనులు పొట్ట నింపడం లేదు... ఉపాధి పని అరకొరగానే ఉంటోంది. చేసిన పనికి సరైన కూలి రాక కడుపు కాలిపోతోంది. దిక్కు లేక కన్నవారిని, పుట్టిన ఊరిని వదిలి దూర ప్రాంతాలకు పోవాల్సి దుస్థితి. కురుపాం నియోజకవర్గంలో దశాబ్దాలుగా రాచరికపు పాలనలో గిరిజన గోడు ఇది. మన్యంలో ఏ ఇంటి తలుపు తట్టినా ఇదే వేదన. టిడిపి, వైసిపి, బిజెపి ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం, స్థానిక ఎమ్మెల్యేలు కూడా పట్టించుకోక పోవడంతో మన్యంలో ఈ దయనీయ పరిస్థితి నెలకొంది. కురుపాం నియోజకవర్గంలో ఏళ్లుగా సాగుతున్న రాచరికపు పాలనలో గిరిజన యువత పట్టణాలకు వలసపోతోంది. ఇదీ ప్రస్తుతం పార్వతీపురం మన్యం జిల్లాలో కనిపిస్తున్న పరిస్థితి.

ప్రజాశక్తి గుమ్మలక్ష్మీపురం

వైసిపి ఐదేళ్ల పాలనలో ఎటువంటి ఉద్యోగ అవకాశాలూ లేక ఏజెన్సీలో యువత వలసల జోరు పెరిగింది. మన్యంలో వేలాదిమంది యువత ఉన్నత చదువులు చదివారు. వీరి కోసం గుమ్మ లక్ష్మీపురం, సాలూరు, పార్వతీపురం, సీతంపేట మండలాల్లో వైటిసిలు ఏర్పాటు చేశారు. అయితే వీటి నిర్వహణ పూర్తిగా కొరవడింది. శిక్షణ ఉపాధి లేని పరిస్థితి. మరోవైపు గుమ్మ లక్ష్మీపురం మన్యంలో కొంతమంది గిరిజన మహిళలకు జీడి ప్రాసెసింగ్ పై చెన్నై లో శిక్షణ ఇచ్చారు. ఇందుకు సంబంధించి జెకెపాడు, దుర్బిలి లో జీడి ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేశారు. అంతా బాగానే ఉన్నా చివర నిమిషంలో పాసింగ్ యూనిట్లు ప్రారంభించకపోవడంతో గిరిజన మహిళలకు ఉపాధి కరువైంది. మరోవైపు డుమ్మంగి చేపల కేంద్రం, లేవిడిలో పట్టు పరిశ్రమ, గుమ్మ లక్ష్మీపురంలో ఫ్యాషన్ టెక్నాలజీ వంటి శిక్షణా కేంద్రాలు మూత పడ్డాయి. మరోవైపు గిరిజనులు పండించే పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక పోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. సాగునీటి ప్రాజెక్టులు లేకపోవడం, వర్షాభావ పరిస్థితిలు వలన కరువు తాండవిస్తోంది.

కురుపాం మండలం ఒబ్బంగి గ్రామంలో వందకుపైగా కుటుంబాల్లో సుమారు 500 మంది గిరిజనులు నివశిస్తున్నారు. ఇక్కడ ప్రతి ఇంటిలోనూ ఒకరిద్దరు యువకులు డిగ్రీ, పీజీ, ఇంటర్ పూర్తి చేసి కూలి పనులపై ఆధారపడుతున్నారు. ఊరిలో ఉపాధి దొరక్క యువకులంతా కేరళ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంతాలకు వలసపోయారు.. చేపల చెరువుల్లోనూ, బోర్‌వెల్స్, భవన నిర్మాణ కార్మికులుగా కష్టపడి వచ్చిన డబ్బుతో గ్రామాలకు తిరిగొస్తున్నారు. ఒబ్బంగిలో కొండగొర్రి రమేష్, మూటకు వాలి, తాడంగి చందు, సింహాద్రితోపాటు గ్రామంలో 50 మందికి పైగా యువకులు వలసపోయారు. నిక్కిడి గ్రామంలో ఆరికి రంగారావు, భార్య సునీత పనుల్లేక ఇంటిల్లిపాది భవన నిర్మాణ పనులకు బెంగళూరు వలస వెళ్లారు. వీరితోపాటు బిడ్డిక దుర్గారావు, బిడ్డిక శ్రీరాం, గంగారాంతోపాటు 30 కుటుంబాలకు పైగా వలసబాట పట్టాయి. ఇలా ఒక్క ఒబ్బంగి పంచాయతీలోనే తోలుంగూడ, బుడ్డిడివలస, జలబగూడ, తియ్యాలిగూడ, సాకి, సాకిగూడ, పీరుంగూడతోపాటు 23 గ్రామాల్లో యువత వలస వెళ్లడంతో గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. మరోవైపు గిరిజనులకు పోడు పంటలే జీవనాధారం. కానీ దళారుల బారిన పడి గిరిజనులు నష్టపోతున్నా.. పాలకులు, ప్రభుత్వం యంత్రాంగం పట్టించుకోవడం లేదు. మరోవైపు అటవీ హక్కుల చట్టం అమలు కాక, పట్టాలు లేక గిరిజన రైతులు నష్టపరిహారాలకు, బ్యాంకు రుణాలకు దూరమవుతున్నారు. ఉపాధిహామీ పనులు కూడా అరకొర కావడం, ఆరేడు నెలలపాటు కూలి చెల్లించకపోవడంతో గిరిజనులకు వలసలే శరణ్యంగా మారాయి. ఏజెన్సీలో గుమ్మలక్ష్మీపురం, కొమరాడ, జియ్యమ్మవలస, పాచిపెంట, సాలూరు, మెంటాడ మండలాల్లో ప్రతి గ్రామంలోనూ యువత వలస బాట పట్టింది. పాలకులు వీటిపై ఏనాడూ దృష్టి సారించడం లేదు. ఏజెన్సీలో ఉపాధి కల్పనకు చర్యలు చేపట్టడం లేదు. ఈ నేపథ్యంలోనే ప్రధానంగా గిరిజన యువత టిడిపి, బిజెపి, వైసిపిలకు బుద్ధిచెప్పాలని నిర్ణయించుకుంది.

మూలనపడ్డ డుమ్మంగి చేపల కేంద్రం

ప్రారంభానికి నోచుకోని జీడి ప్రాసెసింగ్ యూనిట్

చిన్నతరహా పరిశ్రమలు స్థాపించాలి

గుమ్మలక్ష్మీపురం, కురుపాం ఏజెన్సీ మండలాల్లో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ గిరిజన యువతకు ఉపాధి కల్పించాలి. స్థానికంగా ఉపాధి పొందడంతో వలసలు నివారణ అరికట్టవచ్చు. ఆ దిశగా ప్రభుత్వం, ఐటిడిఎ అధికారులు దృష్టి సారించాలి.

- కోలక అవినాష్,
ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి

ఆ రికార్డులు ఇంకా పదిలమే

ప్రజాశక్తి-పార్వతీపురంరూరల్

శాసనసభ ఎన్నికలలో పార్వతీపురం నియోజకవర్గానిది ప్రత్యేక స్థానం. 1952 నుంచి పార్వతీపురం ఎస్‌టి నియోజకవర్గంగా ఉన్నప్పుడు జరిగిన ఎన్నికలలో కురుపాం రాజుల ఆధిపత్యం కొనసాగింది. కేంద్ర మాజీ మంత్రి వైరిచర్ల కిశోర్ చంద్రదేవ్ కుటుంబం అంటే నియోజకవర్గ ప్రజలు ఎంతో అభిమానం చూపించేవారు. 1952లో కిశోర్ తండ్రి వీరభద్రదేవ్ కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించారు. ఆ తరువాత 1955లో వీరభద్రదేవ్ ఆకస్మిక మరణంతో జరిగిన ఉపఎన్నికలలో ఆయన సోదరుడు వైరిచర్ల చూడామణి దేవ్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. అనంతరం ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరి 1957, 1962లో జరిగిన ఎన్నికల్లో గెలిచి, ఎమ్మెల్యేగా ఆరోజుల్లో హ్యాట్రిక్ కొట్టారు. అయితే అప్పట్లో ఆయనకు వచ్చిన మెజారిటీ 28 వేల ఓట్ల రికార్డును పార్వతీపురం ఎమ్మెల్యేలెవరూ ఇప్పటి వరకూ బ్రేక్ చేయలేక పోయారు. 2019లో జరిగిన ఎన్నికలలో వైసిపి అభ్యర్థి అలజంగి జోగారావు తమ సమీప టిడిపి అభ్యర్థి బొబ్బిలి చిరంజీవులుపై 24 వేల ఓట్లకు పైగా మెజారిటీ సాధించారు. 1967 స్వతంత్ర పార్టీ నుంచి, 1983, 1985లో టిడిపి నుంచి మరిశర్ల వెంకటరామినాయుడు మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1972, 1978లో వరుసగా స్వతంత్ర, జనతాపార్టీల నుండి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలవడమే కాకుండా అంజయ్య మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసిన చీకటి పరశు రాం నాయుడు రికార్డులలో నిలిచిపోయారు. 1989, 1994లో ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి యర్రా కృష్ణమూర్తి విజయం సాధించారు. హ్యాట్రిక్ రికార్డు ఛేదిస్తారని అందరూ భావిస్తున్న తరుణంలో 1996లో ఆయన ఆకస్మికంగా మరణించారు. అప్పట్లో జరిగిన ఉప ఎన్నికలలో ఆయన భార్య యర్రా అన్నపూర్ణమ్మ గెలిచి ఎమ్మెల్యే అయ్యారు.

అంతవరకూ టిడిపికి కంచుకోటగా ఉన్న పార్వతీపురం నియోజకవర్గంలో కాంగ్రెస్ నుండి 1999లో మరిశర్ల శివున్నాయుడు, 2004 శత్రుచర్ల విజయరామరాజు గెలుపొందారు. అంతేకాకుండా చీకటి పరశురాం నా యుడు తరువాత రాష్ట్ర మంత్రిగా పదవి చేపట్టిన పార్వతీపురం ఎమ్మెల్యేగా శత్రుచర్ల విజయరామరాజు రికార్డు నమోదు చేశారు. నియోజకవర్గాల పునర్విభజన తరువాత పార్వతీపురం ఎస్‌సికి రిజర్వు అయింది. అనంతరం జరిగిన 2009 ఎన్నికల్లో సవరపు జయమణి, 2014లో టిడిపి నుంచి బొబ్బిలి చిరంజీవులు, 2019లో వైసిపి నుంచి అలజంగి జోగారావు ఒక్కోసారి గెలిచిన ఎమ్మెల్యేలుగా నిలిచారు. ఈసారి ఎన్నికలలో మళ్లీ వైసిపి అలజంగి జోగారావుకు టికెట్ కేటాయించింది. పార్వతీపురం నియోజకవర్గ ఓటర్లు గత ఐదు ఎన్నికల నుంచి రెండోసారి ఎవరికీ అవకాశం ఇవ్వడం లేదు. ఈ ఎన్నికలలో జోగారావు గెలిస్తే.. ఆ ఆనవాయితీని బ్రేక్ చేయడమే కాకుండా, రెండుసార్లు గెలిచే ఎమ్మెల్యేగా రికార్డుకు అవకాశం ఉంది. ఎన్నికలకు కొద్దిరోజులే సమయం ఉన్నందున ప్రజల తీర్పు ఏవిధంగా ఉంటుందో ఎదురుచూడాలి. ఇప్పటివరకూ జరిగిన ఎన్నికల్లో అత్యధికంగా టిడిపి, కాంగ్రెస్ ఆరుసార్లు విజయం సాధించాయి. ఇప్పటివరకూ జరిగిన ఎన్నికలలో కొన్ని రికార్డులు అలాగే పదిలంగా ఉన్నాయి. ఈ ఎన్నికలో వాటిని ఎవరైనా అధిగమిస్తారేమో చూద్దాం..

పార్వతీపురం నియోజకవర్గం నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు

ఏడాది	ఎన్నికైన ఎమ్మెల్యే	పార్టీ
1952	వైరిచర్ల వీరభద్రదేవ్	కాంగ్రెస్
1955(ఉ.ఎ)	వైరిచర్ల చూడామణిదేవ్	స్వతంత్రపార్టీ
1957	వైరిచర్ల చూడామణిదేవ్	కాంగ్రెస్
1962	వైరిచర్ల చూడామణి దేవ్	కాంగ్రెస్
1967	మరిశర్ల వెంకటరామినాయుడు	స్వతంత్రపార్టీ
1972	చీకటి పరశురాం నాయుడు	ఇండిపెండెంట్
1978	చీకటి పరశురాం నాయుడు	జనతాపార్టీ
1983	మరిశర్ల వెంకటరామినాయుడు	టిడిపి
1985	మరిశర్ల వెంకటరామినాయుడు	టిడిపి
1989	యర్రాకృష్ణమూర్తి నాయుడు	టిడిపి
1994	యర్రాకృష్ణమూర్తి నాయుడు	టిడిపి
1996(ఉ.ఎ)	యర్రా అన్నపూర్ణమ్మ	టిడిపి
1999	మరిశర్ల శివున్నాయుడు	కాంగ్రెస్
2004	శత్రుచర్ల విజయరామరాజు	కాంగ్రెస్
2009	సవరపు జయమణి	కాంగ్రెస్
2014	బొబ్బిలి చిరంజీవులు	టిడిపి
2019	అలజంగి జోగారావు	వైసిపి

సంక్షేమ పాలనకు మద్దతివ్వండి

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి

ప్రజాశక్తి- కొత్తవలస, వేపాడ

ఐదేళ్లపాటు చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను చూసి, వైసిపికి ఎన్నికల్లో మద్దతివ్వాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. గురువారం కొత్తవలస మండల కేంద్రంతోపాటు వేపాడ మండలంలో సోంపురం, ఆతవ, అరిగిపాలెం, జగ్గయ్యపేట, ఎఎస్‌పేట గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. గత రెండేళ్లలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో ఉన్నా అన్ని మండలాలు తిరిగి మీ గ్రామాల సమస్యలు తెలుసుకుని పరిష్కరించానని గుర్తుచేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంచి జరిగింది అనిపిస్తేనే ఓటు వేయండన్న దమ్మున్న నాయకుడు జగన్ మాత్రమేనని చెప్పారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కొప్పలవెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, డిసిసిబి చైర్మన్ వివి చినరామినాయుడు, ఎఎంసి చైర్‌పర్సన్ మూకల కస్తూరి, ఎంపిపిలు నీలంశెట్టి గోపమ్మ, డి.సత్యవంతుడు, జెడ్‌పిటిసి నెక్కల శ్రీదేవి, పిఎసిఎస్ అధ్యక్షులు గొరపల్లి శివ, వైసిపి మండల అధ్యక్షులు ఒబ్బిన నాయుడు, జెసిఎస్ ఇన్‌ఛార్జి బొంతల వెంకటరావు, మేలాస్త్రి అప్పారావు, వైస్ ఎంపిపి కర్రి శ్రీను, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు గొరపల్లి రవికుమార్, కొత్తవలస సర్పంచ్ రామస్వామి పాల్గొన్నారు.

వైసిపి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడుబండి

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి-బొండపల్లి

ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని టిడిపి గజపతినగరం ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గుమడాం, ఎడ్లపాలెం, కొవ్వాడపేట, వెదురువాడ, కొత్త పనసలపాడు, పాత పనసలపాడు, మూలపాడు గ్రామాల్లో గురువారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కోరాడ కృష్ణ, మాజీ జెడ్‌పిటిసి బండారు బాలాజీ, మాజీ వైస్ ఎంపిపి బొడ్డు రాము, సర్పంచులు కర్రోతు శ్రీను, పెంటయ్య, తాత, నాయకులు శనపతి శ్రీను, తాళ్లపూడి రమణ, శిడగం శ్రీను పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం మాతోనే సాధ్యం

ఎమ్‌పి బెల్లాన, ఎమ్మెల్యే శంబంగి

ప్రజాశక్తి-బొబ్బిలి/తెర్లాం

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం వైసిపితోనే సాధ్యమని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. పట్టణంలోని 16వ వార్డులో గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎమ్‌పిగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలన్నారు. ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే శంబంగి, ఆయన కుమారుడు శంబంగి శ్రీకాంత్ రెండు బృందాలుగా ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ, వైస్ చైర్మన్ చెలికాని మురళి, కౌన్సిలర్ ఎస్.రామకృష్ణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

తెర్లాం మండలంలోని కొరటాం, కొల్లివలస, ఆమిటి గ్రామాల్లో ఎమ్‌పి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు వైసిపిలో చేరారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి సత్యనారాయణ, జడ్పిటిసి ప్రతినిధి రామారావు, వైసిపి మండల అధ్యక్షులు సత్యం నాయుడు, మాజీ జడ్పిటిసి భువన అప్పలనాయుడు, సర్పంచ్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం.. వైసిపిలో చేరిన వారితో ఎమ్‌పి బెల్లాన, ఎమ్మెల్యే శంబంగి

టిడిపి బూటకపు హామీలను నమ్మొద్దు

ఎమ్మెల్యే బొత్స

ప్రజాశక్తి-బొండపల్లి

ఎన్నికల ముందు టిడిపి ఇచ్చే బూటకపు హామీలను నమ్మొద్దని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య ప్రజలను కోరారు. మండలంలోని గొల్లుపాలెం గ్రామంలో ఎమ్‌పి బెల్లాన చంద్రశేఖర్‌తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొత్స ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. అవినీతికి తావు లేకుండా వాలంటీర్ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే వాలంటీర్ వ్యవస్థను రద్దు చేస్తామన్న చంద్రబాబు.. నేడు మాట మార్చి వాలంటీర్లకు జీతాలు పెంచుతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రెండేళ్లపాటు కరోనా సమయంలోనూ సంక్షేమ పథకాలను అందించి ప్రజలకు అండగా నిలిచామని గుర్తుచేశారు. కరోనా సమయంలో టిడిపి నాయకులు ప్రజలకు ఏమి చేశారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అధికారం కోసం బూటకపు హామీలతో టిడిపి నాయకులు ఓట్ల కోసం వస్తున్నారని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు బివి.ప్రభూజి, ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాలు నాయుడు, ఎంపిపి చల్ల చలంనాయుడు, జెడ్‌పిటిసి రాపాక సూర్యప్రకాశరావు, వైస్ ఎంపిపి గొండేల ఈశ్వరరావు, వైసిపి మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు గొల్లు సతీష్, జెసిఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఈదిబిల్లి కృష్ణ, మాజీ ఎంపిపి బండారు బంగారం, తదితరులు పాల్గొన్నారు.

ప్రచార సభలో ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య

సుజిత్‌కుమార్
1893వ ర్యాంకు

కె.దర్శిని
91.10 పర్సంటైల్

హర్షవర్దన్
88.02 పర్సంటైల్

జెఇఇలో వేదాంత ప్రభంజనం

ప్రజాశక్తి - పార్వతీపురం

జెఇఇ మెయిన్స్ ర్యాంకుల్లో స్థానిక వేదాంత జూనియర్ కళాశాల విద్యార్థులు మరోమారు ప్రభంజనాన్ని సృష్టించారు. ఈ కాలేజీకి చెందిన విద్యార్థి తుమ్మిడి సుజిత్ కుమార్ 1893 ర్యాంకు సాధించి తమ కళాశాల చరిత్రలో అద్భుత ఘట్టాన్ని ఆవిష్కరించాడని ఆ కళాశాల చీఫ్ మెంటర్ డాక్టర్ పెంట అప్పారావు, ప్రిన్సిపాల్ ఎస్ఎల్ నాయుడు కొనియాడారు. అలాగే పలువురు అడ్వాన్స్‌కు అర్హత సాధించినట్టు తెలిపారు. వీరిలో తాళాబత్తుల వీధికి చెందిన కోరాడ దర్శిని 91.10, నర్సిపురానికి చెందిన దొడ్డి హర్షవర్ధన్-88.02, పార్వతీనగర్‌కు చెందిన కె.సుహార్షిని 85.44, బెలగాంకు చెందిన బి.కోమలి 84.80, పి.విష్ణువర్ధన్ 82 పర్సంటైల్ సాధించినట్టు తెలిపారు. వీరంత పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులని, వరుసగా మూడోసారి హ్యాట్రిక్ విజయాలను సాధించిన జూనియర్ కళాశాల అధ్యాపకులను, విద్యార్థులకు వారి తల్లిదండ్రులను చీఫ్ మెంటర్, ప్రిన్సిపల్ అభినందించారు.

డిఇఒకు వినతిని అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

టెన్త్ పరీక్షల స్పాట్ రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

జిల్లాలో పదో తరగతి పరీక్షలకు విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు, స్పాట్ వాల్యుయేషన్ రెమ్యునరేషన్ నిధులు ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాల్లోకి వెంటనే జమ చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి.రమేష్, ఎస్.మురళీమోహనరావు కోరారు. ఈ మేరకు గురువారం ఉపాధ్యాయ నాయకులతో కలిసి డిఇఒకు జి.పగడాలమ్మకు వినతిని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్పాట్ వాల్యుయేషన్‌కు సంబంధించి రూ.22 లక్షలు, పరీక్షలకు సంబంధించి రూ.11 లక్షలు వెంటనే చెల్లించాలని కోరారు. పార్వతీపురం మండలం పులిగుమ్మి టీచర్ ఎస్ఆర్‌ను పోగొట్టినప్పటికీ ఎంఇఒపై చర్యలు తీసుకోవాలని, వెంటనే సదరు ఎస్ఆర్ తయారు చేయడానికి ప్రొసిడింగ్ ఇవ్వాలని డిఇఒను కోరారు. ఈ సమస్యలపై డిఇఒ స్పందిస్తూ మూడు రోజుల్లో రెమ్యూనరేషన్ నిధులు ఉపాధ్యాయులకు చెల్లింపునకు చర్యలు చేపడతామని, అలాగే ఎస్సార్ ప్రొసీడింగ్స్‌ను ఇచ్చేందుకు కషి చేస్తామని హామీ ఇచ్చారు.

పలు గ్రామాల్లో నిమ్మక ప్రచారం

ప్రజాశక్తి - సీతంపేట

ఉమ్మడి పార్టీల జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మక జయకృష్ణ మండలంలోని పెద్దపొల్ల, చిన్న పొల్ల, నాయికంగూడలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే ఏజెన్సీలోని గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ, మండల టిడిపి అధ్యక్షులు సవరతోట మొఖలింగం, మాజీ ఎంపిటిసి మండంగి ప్రకాశం, సర్పంచ్ బిడ్డిక అప్పారావు, మహాశక్తి ప్రచారకర్త తోయిక సంధ్యారాణి, పువ్వల భాస్కర్ రావు, ఆరిక సువర్ణ, ఆరిక వరలక్ష్మి, ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రక్తహీనత నివారణపై దృష్టి సారించాలి : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

రక్తహీనత నివారణపై దృష్టి సారించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు స్పష్టం చేశారు. కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాలకు చెందిన పిహెచ్‌సిల వైద్యాధికారులు, వైద్య సిబ్బందికి పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశాన్ని గుమ్మలక్ష్మీపురంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ జగన్నాథరావు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, శిశువులు, కిశోర బాలికల్లో రక్తహీనతగా గుర్తిస్తే వెంటనే నివారణా చర్యలు చేపట్టి హీమోగ్లోబిన్ శాతం వృద్ధి చెందే వరకూ పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. మొదటి త్రైమాసికంలోనే గర్భిణులు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని తద్వారా హైరిస్క్ గర్భిణీలకు గుర్తించవచ్చని తెలిపారు. శిశు ఆరోగ్య పర్యవేక్షణ అవసరమని టీకాలు, బరువు, శ్వాస ప్రక్రియ తదితర వాటిపై దృష్టి సారించాలన్నారు. ప్రిజం10 పక్కగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జ్వర నిర్ధారణ సత్వరమే జరపాలన్నారు. వేసవి రీత్యా వడదెబ్బ, డీ హైడ్రేషన్‌పై ప్రజల్లో అవగాహన కల్పించి, జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి ఆరోగ్య కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి (డిఎంఒ) డాక్టర్ టి.జగన్ మోహనరావు, ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఘుకుమార్, ఎఫ్‌డిపి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం.వినోద్, ఎపిడిమియాలజిస్ట్ డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మలేరియా రహిత సమాజమే లక్ష్యం

కొత్తవలస : మలేరియా రహిత సమాజమే లక్ష్యమని వియ్యంపేట పిహెచ్‌సి వైద్యాధికారి ఇ.గోపాలకృష్ణ, సబ్ యూనిట్ ఆఫీసర్ బి.శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని వియ్యంపేటలో వైద్య సిబ్బంది, ఆశాలు ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఇఒ నరసింహారావు, ఆప్తాలమిక్ ఆఫీసర్ ఈశ్వరరావు, పిహెచ్ ఎన్.జగదాంబ, హెచ్‌వి పద్మావతి, హెచ్ఎస్ ఈశ్వరరావు, సిబ్బంది ఆశాజ్యోతి, సంతోష్, సురేష్ కుమార్, సత్యారావు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

వేపాడ : మండలంలోని బొద్దాం గ్రామంలో పిహెచ్‌సి సిబ్బంది మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ చేపట్టారు. మలేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నినాదాలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు రమాదేవి, శివాని, పిహెచ్‌సి సూపర్వైజర్, సిబ్బంది పాల్గొన్నారు.

భోగాపురం : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మండలంలోని పోలిపల్లి గ్రామంలో గురువారం పిహెచ్‌సి వైద్యాధికారి టి. తిరుపతి స్వామి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ దోమ తెరలు వాడి దోమకాటుకు గురికాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జయ కుమారి, ఇఒ ప్రభాకర్, సూపర్ వైజర్‌లు సత్యన్నారాయణ, అరుణ సుజాత, ఎమ్ఎల్ హెచ్ పీస్, హెచ్ఎలు, ఏఎన్ఎమ్‌లు, ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిసిసి డిఎం మహేంద్రకుమార్

జిసిసి లక్ష్యం రూ.60కోట్లు : డిఎం

ప్రజాశక్తి - సాలూరు

2024-25 సంవత్సరానికి జిసిసి వ్యాపార లక్ష్యం రూ.60 కోట్లు అని డివిజనల్ మేనేజర్ వి.మహేంద్రకుమార్ చెప్పారు. గురువారం స్థానిక జిసిసి డిపో కార్యాలయంలో బిఎం జె.రామారావుతో కలిసి సాలూరు, మక్కువ, పాచిపెంట, రామభద్రపురం, మెంటాడ మండలాలకు చెందిన సేల్స్‌మాన్లు, కాంట్రాక్టు సేల్స్ మాన్‌లు, డీలర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.56కోట్లు లక్ష్యం కాగా, ఈ ఏడాది రూ.60 కోట్లకు చేరినట్లు తెలిపారు. వచ్చే ఏడాది కూడా రూ.60 కోట్లు లక్ష్యంగా చేసుకుని ముందుకు వెళు న్నట్లు చెప్పారు. ఈ మేరకు డిఆర్ డిపోల అమ్మకాలు, అటవీ, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు, డిఆర్ స్టాకులపై సమీక్ష నిర్వహించారు. రానున్న ఏడాదిలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోడానికి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు సిబ్బంది సహకరించాలని కోరారు. నిత్యావసర సరుకుల పంపిణీలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎంఎల్ఎస్ పాయింట్ తనిఖీ

మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద జిసిసి నిర్వహిస్తున్న ఎంఎల్ఎస్ పాయింట్‌ను డిఎం మహేంద్ర కుమార్ తనిఖీ చేశారు. గోడౌన్‌లో ఉన్న సరుకుల నిల్వలు, స్టాకులు, రికార్డు లను పరిశీలించారు. సాలూరు మండలానికి చెందిన 8 డిపోల సరుకులు పాచిపెంట, మక్కువ మండలాలకు మ్యాపింగ్ కావడంతో ఆ సరుకులు ఆ డిపోలకు అలాట్‌మెంట్ చేసినట్లు గోడౌన్ ఇన్‌ఛార్జి రాములు తెలిపారు. దీనిపై సివిల్ సప్లయ్ డిఎం, డిఎస్‌ఒలకు ఫిర్యాదు చేశామని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సమావేశంలో అకౌంటెంట్ గొంతెమ్మ వున్నారు.

మరో అవకాశమిస్తే అభివృద్ధి చేస్తా : రాజన్నదొర

ప్రజాశక్తి - సాలూరు

ఎమ్మెల్యేగా మరో అవకాశం ఇస్తే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పరుగెత్తిస్తానని డిప్యూటీ సీఎం రాజన్నదొర అన్నారు. పట్టణంలోని 25వ వార్డు పిఎన్ బొడ్డవలసలో రాజన్నదొర ఇంటింటికీ తిరిగి అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జర్జాపు సూరిబాబు జెసిఎస్ కన్వీనర్ గిరిరఘు కౌన్సిలర్ సింగారపు ఈశ్వరరావు, వైసిపి నాయకులు టి.బలరాం పాల్గొన్నారు.

పలు కుటుంబాలు వైసిపి లో చేరిక

పట్టణంలోని 15వ వార్డు కుమ్మరివీధికి చెందిన 30 కుటుంబాలు గురువారం వైసిపి లో చేరాయి. డిసిఎంఎస్ డైరెక్టర్ పిరిడి రామకృష్ణ, వైసిపి నాయకులు లెంక శివ, రౌతు సురేష్ ఆధ్వర్యాన వారు డిప్యూటీ సీఎం రాజన్నదొర సమక్షంలో పార్టీలో చేరారు. వారిని కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. గుమడాంలో10 కుటుంబాలకు చెందిన టిడిపి కార్యకర్తలు వైసిపిలో చేరారు. వైసిపి జిల్లా కార్యదర్శి జర్జాపు సూరిబాబు ఆధ్వర్యాన వారు వైసిపిలో చేరారు.

ఏజెన్సీ ప్రాంతంలో వైసిపి ప్రచారం

సాలూరు: మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో వైసిపి నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ రెడ్డి పద్మావతి, వైస్ ఎంపిపి

పట్టణంలో ప్రచారం చేస్తున్న డిప్యూటీ సిఎం రాజన్నదొర

రెడ్డి సురేష్, మండల జెసి ఎస్ కన్వీనర్ కళ్ళేపల్లి త్రినాథ్ నాయుడు, ఎస్‌టి సెల్ జిల్లా కన్వీనర్ కొండ గొర్రి ఉదయ్ కుమార్, కరడవలస, కొత్తవలస గ్రామాలలో ఇంటింటికీ తిరిగారు. ఎమ్మెల్యేగా రాజన్నదొరని మరోసారి గెలిపించాలని, గిరిజన సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు.

ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలి

ప్రజాశక్తి - జియ్యమ్మవలస

సార్వత్రిక ఎన్నికలను మీ గ్రామంలో సజావుగా సాగనివ్వాలని గ్రామాల్లో ఎలాంటి తగాదాలు, వివాదాలు చోటు చేసుకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని చినమేరంగి సిఐ బి మంగరాజు హెచ్చరించారు. గురువారం కుదమ పంచాయతీలో ఓటర్లకు అవగాహన కల్పించారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. గతంలో ఇదే గ్రామంలో వివాదాలతో అనేకమంది పోలీస్ స్టేషన్, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని ఇలాంటి పరిస్థితి తిరిగి రాకుండా ప్రజలంతా పోలీసులకు సహకరించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులకు సూచనలు చేస్తున్న సిఐ మంగరాజు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - భోగాపురం, విజయనగరంటౌన్, గుర్ల

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి విద్యుత్ సరఫరా పనులు కారణంతో పాటు సవరవల్లి విద్యుత్ సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ కారణంగా సుమారు 20 గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ గ్రామీణ ఇ.ఇ జి.సురేష్ బాబు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ అంతరాయం ఉంటుందన్నారు. **గుర్ల**: గుర్ల సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి లైన్‌లో శుక్రవారం మరమ్మత్తు పనులు చేపడుతుండడంతో విద్యుత్తుకు అంతరాయం ఏర్పడనుందని ఎఇ రమేష్ తెలిపారు.

విజయనగరంలో శుక్రవారం ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు 132 కెవి సబ్ స్టేషన్‌లో లైన్‌ల మరమ్మతు పనులు కారణంగా విద్యుత్తు అంతరాయం ఏర్పడుతుందని ఇఇ హరి తెలిపారు. 33 కెవి గజపతినగరం, 33 కెవి వుడా కాలనీ, 33 కెవి బుచ్చన్న కోనేరు ప్రాంతాల్లో విద్యుత్తుకు అంతరాయం ఏర్పడనుందన్నారు. 33/11 కెవి సబ్ స్టేషన్ అయ్యన్నపేట, 33/11 కెవి సబ్ స్టేషన్ గాజులరేగ, 33/11 కెవి సబ్ స్టేషన్ ఎల్ బి కాలనీ 33/11 కెవి సబ్ స్టేషన్ కలెక్టర్ ఆఫీస్ ఏరియా, విద్యుత్తు నిలిపివేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వినియోగదారులంతా సహకరించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

ప్రజాశక్తి
శుక్రవారం 26 ఏప్రిల్ 2024

పార్లమెంటుకు 10.. అసెంబ్లీకి 25

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

జిల్లాలో పార్లమెంటుకు పది, శాసన సభకు ఎనిమిది నామినేషన్లు గురువారం దాఖలయ్యాయి. అరకు పార్లమెంటు నియోజక వర్గానికి స్వతంత్ర అభ్యర్థులుగా హేమనాయక్ వడితే, మండల గిరిధర రావు, అతిధి, సమారెడ్డి బాలకష్ణ, రొబ్బా నానిబాబు, ఉర్లాక త్రినాథ ఒక్కొక్క సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేయగా, లకే అశోక్‌కుమార్ రెండు సెట్లు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. భారత ఆదివాసీ పార్టీ అభ్యర్థిగా మొట్టడం రాజ బాబు, కాంగ్రెస్ అభ్యర్థిగా అతిధి, బిజెపి అభ్యర్థి తరపున ఒక్కొక్క సెట్ నామినేషన్ పత్రాలను అరకు పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నిశాంత్ కుమార్ కు దాఖలు చేసారు.

పార్వతీపురం అసెంబ్లీ నియోజక వర్గంలో జై భీమ్ రావు పార్టీ అభ్యర్థిగా గుంట జ్యోతి ఒక సెట్, వైసిపి అభ్యర్థిగా అలజంగి జోగారావు తరపున ఒక సెట్, టిడిపి తరపున బోనెల విజయ చంద్ర ఒక సెట్, ఇదే పార్టీకి చెందిన కాతుల అనూష, కాంగ్రెస్ అభ్యర్థులుగా బత్తిన జ్ఞానానందం, బత్తిన మోహన రావు ఒక సెట్ నామినేషన్ పత్రాలను, స్వతంత్ర అభ్యర్థిగా పారిశర్ల అప్పారావు ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి కె.హేమలతకు సమర్పించారు.

పలుచోట్ల అట్టహాసంగా అభ్యర్థుల నామినేషన్లు

నామినేషన్ పత్రాలను అందజేస్తున్న టిడిపి అభ్యర్థి విజయచంద్ర

కురుపాం : కురుపాం నియోజక వర్గం నుంచి మొత్తం 11 మంది ఎమ్మెల్యే అభ్యర్థులకు గాను 19 నామినేషన్లు వేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వివి రమణ తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా తాడంగి శ్రీహరిరావు నాయుడు ఒక సెట్, టిడిపి అభ్యర్థి టి.జగదీశ్వరి తోయక తరపున మూడవ సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. వైసిపి అభ్యర్దిగా మండంగి సంతోషిక సెట్, బిఎస్‌పి అభ్యర్థిగా తాడంగి మిన్నారావు ఒక సెట్, వైసిపి అభ్యర్థిగా పి.పుష్ప శ్రీవాణి ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి వివి రమణ కు దాఖలు చేశారు.

పాలకొండ : పాలకొండ అసెంబ్లీ వర్గంలో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జైపాల్ కద్రక ఒక సెట్, జాతీయ జనసేనా పార్టీ అభ్యర్థిగా నిమ్మక కృష్ణ ఒక సెట్, బిఎస్‌పి అభ్యర్థిగా ఊయక భానుచందర్ ఒక సెట్, వైసిపి అభ్యర్థిగా విశ్వసరాయి కళావతి ఒక సెట్, కాంగ్రెస్ అభ్యర్థిగా కూరంగి కృష్ణారావు ఒక సెట్, జనసేన పార్టీ అభ్యర్థిగా నిమ్మక జయకృష్ణ రెండో సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి శుభం బన్సల్ కు దాఖలు చేసారు.

సాలూరు : సాలూరు శాసన సభ నియోజక వర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా గేదెల రామకృష్ణ రెండు సెట్లు, సమాజ్ వాదీ పార్టీ అభ్యర్థిగా పూసురు సాయి, వైసిపి అభ్యర్థిగా పీడిక రాజన్న దొర మరో సెట్, టిడిపి అభ్యర్థిగా గుమ్మిడి సంధ్యారాణి మరో సెట్ నామినేషన్ పత్రాలను, తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గుమ్మిడి పద్వీ ఒక సెట్ నామినేషన్ పత్రాలను, కాంగ్రెస్ అభ్యర్థిగా ముద్వల పుష్పరావు ఒక సెట్, బిఎస్‌పి అభ్యర్థిగా ముద్వల జ్ఞానప్రకాష్ ఒక సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి సి.విష్ణు చరణ్‌కు దాఖలు చేశారు.

భారీ ర్యాలీలతో టిడిపి అభ్యర్థుల నామినేషన్

పార్వతీపురంటౌన్ : పార్వతీపురం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బోనేల విజయచంద్ర నాయకులు, కార్యకర్తల నడుమ అట్టహాసంగా గురువారం తన నామినేషన్ వేశారు. తొలుత స్థానిక పాత బస్టాండ్ కూడలి నుండి ప్రధాన రహదారి గుండా కోలాటం, తప్పెట గుళ్ళ, డీజే, తీన్మార్ డప్పులు, తదితర వాటితో ప్రధాన రహదారి గుండా ఆర్‌డిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

సాలూరు రూరల్ : టిడిపి అభ్యర్థిగా గుమ్మిడి సంధ్యారాణి నామినేషన్ వేసిన అనంతరం భారీ ర్యాలీ పట్టణంలో నిర్వహించారు. ఈ ర్యాలీని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఈ ప్రాంత అభివృద్ధిని చేసి చూపిస్తానని అన్నారు. మీ అందరి మన్ననలతో ఎమ్మెల్యేగా గెలుస్తానని ధీమాను వ్యక్తం చేశారు. అనంతరం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి బోసుబొమ్మ జంక్షన్, డీలక్స్ సెంటర్, కోటదుర్గ కోవెల, డబ్బీ వీధి మీదుగా భారీ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో అరకు ఎంపీ అభ్యర్థిని కొత్తపల్లి గీత, మాజీ ఎమ్మెల్యే ఆర్‌పి భంజ్‌దేవ్, సాలూరు, మక్కువ, పాచిపెంట, మెంటాడల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాలూరులో టిడిపి నిర్వహించిన భారీ ర్యాలీ

ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ జగన్నాధరావు

మలేరియా రహిత జిల్లాగా మార్చేందుకు కృషి

ప్రజాశక్తి పార్వతీపురంరూరల్

మలేరియా నివారణకు అందరి సమన్వయంతో సమిష్టి కృషి చేయాలని, సమానత్వ సాధనకు మలేరియా వ్యతిరేక పోరాటాన్ని ఉధృతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవం కార్యక్రమం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ప్రాంగణంలో గురువారం నిర్వహించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా నియంత్రణకు దోమల వ్యాప్తిని అరికట్టడం ప్రధానమని, అందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వలేకుండా చూసుకోవాలని, తద్వారా దోమలు వృద్ధి చెందకుండా ఉంటాయన్నారు. మలేరియా ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సిబ్బందికి సూచించారు. జిల్లా మలేరియా అధికారి (డిఎంఒ) డాక్టర్ టి.జగన్‌మోహనరావు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు ఫీవర్ సర్వే చేపట్టి జ్వర లక్షణాలున్న వారిని గుర్తించాలని, అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధిలో మలేరియా నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో ఎఎంఒ సూర్యనారాయణ, కన్సల్టెంట్ రామచంద్రుడు, ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ నగేష్‌రెడ్డి, డెమోలు యోగీశ్వరరెడ్డి, సన్యాసి రావు, వైద్యారోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

12 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - సీతంపేట

పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గానికి ఈనెల 18 నుంచి 25 వరకు 12 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి శుభం బన్సాల్ తెలిపారు. వీటిలో వైసిపి రెండు సెట్లు, ఒకటి డమ్మీ, జనసేన రెండు సెట్లు, కాంగ్రెస్ ఒకటి, మరొకటి డమ్మీ, జిడిపి పార్టీ ఒకటి, జాతీయ జనసేన పార్టీ 1, నవరంగ కాంగ్రెస్ పార్టీ 1, బిఎస్పి 1, స్వతంత్ర అభ్యర్థి 1 మొత్తం 12 నామినేషన్లు దాఖలు చేశారు.

ఇండియా వేదిక అభ్యర్థుల గెలుపునకు కృషి

ప్రజాశక్తి - సాలూరు

కాంగ్రెస్, సిపిఎం, సిపిఐతో కూడిన ఇండియా వేదిక తరపున పోటీ చేసే ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సిగడాపు బంగారయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్వైనాయుడు, సిపిఐ సీనియర్ నాయకులు సిద్దాబత్తుల రామచంద్రరావు చెప్పారు. గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిజెపి నాయకత్వంలో ఎన్‌డిఎ కూటమికి వ్యతిరేకంగా కాంగ్రెస్, వామపక్షాల సారధ్యంలో ఇండియా వేదిక ఏర్పడిందని చెప్పారు. ఈ వేదిక తరపున అరుకు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి అప్పలనర్స, సాలూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని చెప్పారు. పదేళ్లలో మోడీ ప్రభుత్వం హయాంలో సామాన్యులపై పెనుభారం మోపి కార్పొరేట్లకు రాయితీలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. మతం పేరుతో ఉన్మాదం రెచ్చగొట్టేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు.

కాంగ్రెస్ అభ్యర్థి మార్పు పై ఆశాభావం

నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం సానుకూలమైన నిర్ణయం తీసుకుంటుందని భావిస్తున్నామని పట్టణ అధ్యక్షుడు సిగడాపు బంగారయ్య చెప్పారు. నామినేషన్ల ఉపసంహరణ గడువులోగా అధిష్టానం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ద్వారపు రెడ్డి పుండరీకాక్ష నాయుడు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పార్టీ కోసం పని చేస్తాం : భూదేవి

ప్రజాశక్తి-పాలకొండ

తమ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు తూచా తప్పకుండా పాటించి పని చేస్తానని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి పడాల భూదేవి అన్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టిన భూదేవి కోటదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలో అందర్నీ కలుపుకుని కూటమి విజయానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సామంతుల దామోదరరావు, వారాడ సుమంత్‌నాయుడు, ఖండాపు వెంకటరమణ, గుమ్మిడి సింహాద్రి, గండి రామినాయుడు, శాసపు సర్వారావు, సీఎల్ నాయుడు, సవర గుంపు, ప్రకాశరావు తదితరులు ఉన్నారు.

ముడుపులు వసూళ్లపై విచారణ చేయాలి

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

గిరిజన సంక్షేమ శాఖలో సిఆర్‌టిల రెగ్యులరైజేషన్ ప్రక్రియకు సంబంధించి ముడుపులు వసూలు చేయడంపై ఐటిడిఎ అధికారులు సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కోలక అవినాష్ డిమాండ్ చేశారు. ఎల్‌పి తెలుగు పండిట్ 18 పోస్టులు మంజూరు ఉంటే 25 చేశారని, 7 పోస్టులు అదనంగా రెగ్యులర్ చేశారని అన్నారు. పిఇటి ఒక పోస్ట్ జిఒలో ఉండగా నాలుగు అదనంగా రెగ్యులర్ చేస్తూ ఐదు పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టారని అన్నారు. జిఒలో 27 ఎస్‌జిటి పోస్టులు ఉండగా 37 రెగ్యులర్, స్కూల్ అసిస్టెంట్ (సబ్జెక్టు ప్రస్తావన లేకుండా) 13 రెగ్యులర్, 4 గురు హిందీ పండిట్ సిఆర్‌టిలుగా పనిచేసిన వారిని ఎల్పీ గ్రేడ్-2గా రెగ్యులర్, 5 గురు పార్ట్ టైం చేరిన వారికి కూడా రెగ్యులర్ పోస్టింగ్స్ ఇచ్చారని తెలిపారు. గిరిజనుల కోసం ఏర్పాటు చేసిన ఐటిడిఎ అవినీతికి అడ్డాగా మారడం విచారకరం అన్నారు.

వాహనాలకు పెట్టిన పార్టీ జెండాలు

ఎన్నికల నిబంధనలకు నీళ్లు

అనుమతి లేకుండా వాహనాలకు జెండాలు

ప్రజాశక్తి - సాలూరు

నియోజకవర్గంలో యథేచ్ఛగా ఎన్నికల నిబంధనలకు నీళ్ళు వదులుతున్నారు. నిబంధనల ప్రకారం ఏదైనా వాహనానికి పార్టీ జెండా కడితే సంబంధిత వాహనానికి ఎన్నికల అధికారి నుంచి అనుమతి పొంది వుండాలి. ఆ విధంగా అనుమతులు లేకుండా పదుల సంఖ్యలో వాహనాలకు టిడిపి జెండాలు కట్టి కార్యకర్తలు అభిమానులను ర్యాలీకి తరలించారు. గురువారం పట్టణం లో టిడిపి నిర్వహించిన ర్యాలీకి జనాలను తీసుకొచ్చిన వాహనాలకు టిడిపి, జనసేన జెండాలు వున్నాయి. ఈ విధంగా పార్టీ జెండాలు కట్టిన వాహనాలకు ఎన్నికల అధికారుల నుంచి అనుమతి పొందాలి. కానీ ఎలాంటి అనుమతుల్లేకుండా జెండాలు కట్టిన వాహనాలను వినియోగించడం ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకమనే వాదనలు వినిపిస్తున్నాయి. దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి మరి.

ట్రాఫిక్‌లో చిక్కుకున్న వాహనాలు

సువర్ణముఖీ నది వంతెనపై ట్రాఫిక్ జామ్

ప్రజాశక్తి - సీతానగరం

స్థానిక సువర్ణముఖీ నది వంతెనపై ట్రాఫిక్ రెండు గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. గురువారం ఉదయం 9:30 నుంచి 11:30 వరకు ట్రాఫిక్ నిలిచిపోయింది. ట్రాఫిక్ నిలిచిపోవడంతో అప్పయ్యపేట వరకు అలాగే చినబోగిలి వరకు వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో భానుడు ప్రభావం ఎక్కువ ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ వంతెనపై భారీగా వాహనాలు రాకపోకలు నియంత్రిస్తే కానీ ఈ ట్రాఫిక్ సమస్య పోదని ప్రయాణికులు అంటున్నారు. అలాగే బ్రిడ్జి మరమ్మతులకు చేసినప్పటికీ ఎప్పుడు కూలుతుందోనని ప్రజలు, ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు పోలీసు జోక్యం చేసుకొని వాహనాలను నియంత్రించి ట్రాఫిక్ సమస్య పరిష్కరించే వరకూ దగ్గరుండి అన్ని వాహనాల రాకపోకలను నియంత్రించారు. అయితే బ్రిడ్జిపై నిరంతరం ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం అధికార యంత్రాగం చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు

టెన్త్ రీకౌంటింగ్‌కు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-విజయనగరం

పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి రీవెరిఫికేషన్, రీకౌంటింగ్ కోసం విద్యార్థులు తమ దరఖాస్తులను వారి స్కూల్ లాగిన్‌లో ఆన్‌లైన్‌లో ద్వారా మాత్రమే ఫీజు చెల్లించి దరఖాస్తు చేయాలని డిఇఒ ప్రేమ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సిఎఫ్ ఎంఎస్ చలానా ద్వారా ఫీజు చెల్లించరాదని తెలిపారు. విద్యార్థులు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల దగ్గరకు వెళ్లి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 1 నుంచి 8వరకు జరుగుతాయని తెలిపారు. సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఏప్రిల్ 29 నుండి మే 4 లోగా అపరాద రుసుము లేకుండా ఫీజు చెల్లించవచ్చునని తెలిపారు. అపరాధ రుసుము ఒక సబ్జెక్టు కు రూ.25తో మే 5 నుంచి 6వ తేదీ వరకు అపరాధ రుసుం రూ.50తో మే 8వరకు చెల్లించవచ్చునని తెలిపారు. తత్కాల్ అపరాధ రుసుముతో మే 10వరకు పరీక్ష ఫీజును ఎపి లైన్‌లో చెల్లించాలని డిఇఒ ప్రేమ్‌కుమార్ తెలిపారు.

సార్వత్రిక విద్యా పీఠం ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-విజయనగరం

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. 10వ తరగతి ఉత్తీర్ణతా శాతంలో మన జిల్లా రాష్ట్రంలో 22వ స్థానంలో నిలిచింది. ఇంటర్‌లో రాష్ట్రంలో 19వ స్థానంలో నిలిచింది. పదో తరగతిలో 760 మంది హాజరు కాగా 115 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్‌లో 1363 మంది విద్యార్థులు హాజరు కాగా, 650 మంది ఉత్తీర్ణులయ్యారు.

ఎన్నికల సాధారణ పరిశీలకులుగా హనిష్ చాబ్ర

ప్రజాశక్తి-విజయనగరంకోట

గజపతినగరం, నెల్లిమర్ల, విజయనగరం నియోజక వర్గాల పరిశీలనకు ఎన్నికల పరిశీలకులుగా హనిష్ చాబ్ర కలెక్టర్ కార్యాలయానికి గురువారం చేరుకున్నారు. గురువారం నుంచి 9550224904 ఫోన్ నెంబర్‌లో అందుబాటులో ఉంటారని ఎన్నికల అధికారి ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, సమాచారం కోసం, ఎన్నికలకు సంబంధించి పోటీలో ఉన్న అభ్యర్థుల ఎన్నికల కోడ్ ఉల్లంఘన, నగదు, మద్యం పంపిణీ తదితర అంశాలపై ఫిర్యాదులను తగు ఆధారాలతో, ఫోటోగ్రాఫ్ , లేదా వీడియో , వాయిస్ మెసేజ్ ద్వారా ఫిర్యాదు దారు కాంటాక్ట్ నెంబర్ , అడ్రస్‌తో సహా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు సాధారణ పరిశీలకులు కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 10.30 నుండి 11.30వరకు అధికారికంగా ప్రజలను కలిసేందుకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

కంట్రోల్ రూమ్‌ను పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకులు

కంట్రోల్ రూమ్ పరిశీలన

ప్రజాశక్తి-విజయనగరం కోట

చీపురుపల్లి, రాజాం, బొబ్బిలి, ఎచ్చెర్ల నియోజక వర్గాల ఎన్నికల పరిశీలకులు తలాత్ పర్వేజ్ ఇక్బాల్ గురువారం ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను, మీడియా కేంద్రాన్ని సందర్శించారు. కంట్రోల్ రూములో ఏర్పాటు చేసిన వాహనాల జిపిఎస్, చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల లైవ్ కార్యక్రమాలను, మీడియా మానిటరింగ్ , ఎంసిసి, సి-విజిల్, 24/7 ఫిర్యాదుల విభాగం, సోషల్ మీడియా పర్యవేక్షణ , రిపోర్ట్స్ విభాగాలను తనిఖీ చేసారు. అన్ని విభాగాల నుండి చేస్తున్న కార్యక్రమాల వివరాల నివేదికలను సమర్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం మీడియా సెంటర్‌ను సందర్శించారు. ఎంసిఎంసి ద్వారా జారీ చేస్తున్న అనుమతులపై ఆరా తీసారు. పెయిడ్ న్యూస్, ప్రకటనలను అభ్యర్థుల ఖాతాల్లో వేయాలని సూచించారు. పరిశీలకుని వెంట డిఆర్ఒ అనిత, సిపిఒ బాలాజీ, డిఐపిఆర్ఒ రమేష్ ,కంట్రోల్ రూం అధికారులు పాల్గొన్నారు.

ఇండియా ఫోరం అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి - సీతంపేట

బిజెపి కూటమిని చిత్తుగా ఓడించి ఇండియా ఫోరం బలపర్చిన అరుకు పార్లమెంట్ సిపిఎం అభ్యర్థి అప్పలనరసను, పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చంటిబాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మండల కార్యదర్శి ఆరిక భాస్కర్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ అప్పలనరస విద్యార్థి దశ నుంచే ఉద్యమం అనేక సమస్యలపై పోరాడిన వ్యక్తిని అన్నారు. అరుకు పార్లమెంట్ నియోజకవర్గ సమస్యలపై అవగాహన ఉందని, ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రజాసేవకే అంకితమైన నైతిక విలువలు ఉన్న వ్యక్తిని అన్నారు. పాలకొండ పోరాటాల గెడ్డ చరిత్ర ఉందని నియోజకవర్గంలో 287 బూత్‌ల్లో ప్రచారం అని ప్రాంతాల్లో జరగాలని అన్నారు. అప్పలనరసను, చంటిబాబును గెలిపించుకోవాలన్నారు. బిజెపి స్కాంలు అక్రమాలు చేసేవారే చేరుతారని, వారికి బిజెపి ప్రకటిస్తుందని అన్నారు. ఇప్పటి వరకు కొండపోడు పట్టాలు లేదని ప్రత్యేక హెూదా లేదని సబ్‌ప్లాన్ నిధుల్లేవని, రైల్వే జోన్ లేదని, ప్రత్యేక హెూదా లేదని, స్టీల్ ప్లాంట్‌పై ప్రైవేటీకరణపై ప్రయత్నాలపై మూడున్నరేళ్లుగా పోరాటాలు చేస్తున్నారని గుర్తు చేశారు. జిఒ 3ను ఎత్తివేస్తే కనీసం వైసిపి ప్రభుత్వం పిటిషన్ కూడా వేయలేదన్నారు. బిజెపిని, దాని తొత్తు పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం

కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా సిపిఎం కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తిరుపతిరావు, జి.సింహాచలం, నాయకులు దావాల రమణారావు, జగన్నానాయకులు, సిపిఐ కార్యదర్శి మన్మధరావు, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రాలను సందర్శించిన పరిశీలకులు

ప్రజాశక్తి - పార్వతీపురంరూరల్

స్థానిక కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల కమాండ్ కంట్రోల్ రూమ్‌ను, కౌంటింగ్ కేంద్రాలను సాధారణ, శాంతి భద్రతల పరిశీలకులు ప్రమోద్ కుమార్ మెహర్, నయీం ముస్తఫా మన్సూరీలు గురువారం పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఎన్నికల ప్రవర్తన నియమావళి విభాగం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్, మీడియా సెంటర్, సోషల్ మీడియా విభాగం, వ్యయ విభాగం, పిర్యాదులు విభాగం, చెక్ పోస్టుల పర్యవేక్షణ నియంత్రణ విభాగం, జియో టాగింగ్ వాహనాల పర్యవేక్షణ విభాగం తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉద్యాన కళాశాల లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. కలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లాలో చేపట్టిన చర్యలను, కమాండ్ కంట్రోల్ రూమ్ పనితీరును వివరించారు. కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలు, తదితర విషయాలను వివరించారు. కార్యక్రమంలో జెసి ఎస్ ఎస్ శోబిక, డిఆర్ఒ జి.కేశవ నాయుడు, పలువురు నోడల్ అధికారులు, సహాయ వ్యయ పరిశీలకులు ఆర్ వి రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటరీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులుగా ప్రమోద్ కుమార్

పార్లమెంటరీ నియోజకవర్గ సాధారణ పరిశీలకులుగా ప్రమోద్ కుమార్ మెహర్‌ను ఎన్నికల సంఘం నియమించింది. గురువారం జిల్లాకు చేరుకున్నారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంను తనిఖీ చేశారు. పోలీస్ అతిథిగృహం సూట్ నెంబర్-1 లో బస చేస్తున్నారు. పరిశీలకుల ఫోన్ నంబరు 7569898830 కాగా, పరిశీలకుల సమన్వయ అధికారిగా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం డి నాయక్ (9494427718) వ్యవహరిస్తున్నారు. ఎన్నికల సంబంధిత అంశాలపై సమాచారం, పిర్యాదులు సమర్పించవచ్చని ఆయన తెలిపారు.అంతకుముందు పరిశీలకులు ప్రమోద్ కుమార్ మెహర్, నయీం ముస్తఫా మన్సూరీలను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ గురువారం స్థానిక పోలీస్ గెస్ట్ హౌస్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా నిర్వహణకు అమలు చేస్తున్న ప్రణాళిక, సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు, పటిష్ట నిఘా, తదితర అంశాలపై కలెక్టర్, ఎస్పీ వివరించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేలా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టామని తెలిపారు. ఖచ్చితమైన ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుతో పాటు పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అనుసరించాల్సిన విధానంపై చర్చించారు.

కంట్రోల్ రూమ్‌లో టివి స్క్రోలింగ్‌లను పరిశీలిస్తున్న పరిశీలకులు

మీ ఓటు.. మీ భవిష్యత్తు

అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ ఆకట్టుకున్న ఫ్లాష్ మాబ్

ప్రజాశక్తి-విజయనగరం కోట

మీరు వేసే ప్రతీ ఓటు మీ భవిష్యత్తును నిర్ణయిస్తుందని అసిస్టెంట్ కలెక్టర్ సహాదిత్ వెంకట త్రివినాగ్ అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని కోట జంక్షన్, బాలాజీ జంక్షన్, మయూరి జంక్షన్ వద్ద కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ విద్యార్థులు ఫ్లాష్ మాబ్ నిర్వహించి, ఓటు హక్కు వినియోగం పట్ల అవగాహన కల్పించారు. హుషారైన నృత్యాలను ప్రదర్శించి ఉర్రూతలూగించారు.

ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ త్రివినాగ్ మాట్లాడుతూ, ఓటు వజ్రాయుధం లాంటిదని పేర్కొన్నారు. మన భవిష్యత్తును నిర్ణయించే ఓటును చాలా ఆలోచించి సరైన వ్యక్తికి వేయాలని సూచించారు. కెవైసి యాప్‌లో ప్రతి అభ్యర్థి వివరాలు ఉన్నాయని, వాటిని సూచి నిర్ణయించుకోవాలని చెప్పారు. మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని, దానిని నిర్ణయించుకొనే శక్తి ఓటుకే ఉందని స్పష్టం చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతీఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకొని శతశాతం ఓటింగ్‌ను నమోదు చేయాలని కోరారు. 1950 కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, అలాగే ఓటుకు సంబంధించిన వివరాలను కూడా తెలుసుకోవచ్చునని సూచించారు. కార్యక్రమంలో బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు, స్వీప్ నోడల్ ఆఫీసర్, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ తిరుమలరావు, జిల్లా క్రీడాధికారి వెంకటేశ్వర్రావు, ట్రైబల్ యూనివర్సిటీ డీన్ జెపి మిశ్రా, ఎఒ డాక్టర్ ఎన్‌వి సూర్యనారాయణ, రీసోర్స్ పర్సన్ పద్మనాభం, హౌసింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మయూరిజంక్షన్ వద్ద ఫ్లాష్‌మాబ్ నిర్వహిస్తున్న సిటియు విద్యార్థులు